



# సిసి కెమెరాలతో నేరాలకు చెక్

**సూర్యాపేట జిల్లా ఎస్‌పి రాజేంద్రప్రసాద్**


నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 05, మే 2023 16 పేజీలు

వివరాలు లోపలి పేజీల్లో...



# కొనసాగుతున్న.. నిరసనలు

**ఏడవ రోజుకు చేరిన పంచాయతీ కార్యదర్శుల సమ్మె**

పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న దీక్షలు గురువారం నాటికి ఏడవ రోజుకు చేరుకున్నాయి. జిల్లా వ్యాప్తంగా వంటా వార్పు ద్వారా వినూత్నరీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ఆగని.. వానలు

నడిగూడెం, ప్రభాతవార్త

గత పది రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలు రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నాయి. ఎప్పుడు వర్షం కురుస్తుందో, వాతావరణం ఎప్పుడు అనుకూలిస్తుందో రైతులకు అర్థం కాని పరిస్థితి నెలకొంది. యాసంగి సీజన్‌లో ఎప్పుడు ఇంత విపత్కర పరిస్థితులను ఎదుర్కోలేదని రైతులు అంటున్నారు. అకాల వర్షాలు వెంటాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు వ్యవసాయ శాఖ అధికారులు జరిగిన పంటల నష్టాన్ని అంచనా వేస్తుండగా మరో వైపు అకాల వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. దీంతో జరిగే పంట నష్టం పెరుగుతుంది. అధికారులకు కూడా పాలుపోని పరిస్థితి ఏర్పడింది.

**ఐకెపి కేంద్రాల్లో జలమయమవుతున్న ధాన్యపు రాశులు**

**అన్నదాతకు తప్పని అవస్థలు**

**ఈ నెల 12 వరకు పంటల నష్టంపై సర్వే**





2 లో..



2లో...

## సిఈఐఆర్ ద్వారా 50ఫోన్లు బాధితులకు అందజేత

**జిల్లా ఎస్‌పి అపూర్వరావు**

ప్రభాతవార్త-నల్లగొండ

సిఈఐఆర్ పోర్టర్ ద్వారా నల్లగొండ టూటౌన్ పరిధిలో పోగొట్టుకున్న, చోరీకి గురైన మొబైల్ ఫోన్లను గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో 60మంది బాధితులకు జిల్లా ఎస్‌పి అపూర్వరావు అందజేయడం జరిగింది. ఈసందర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ పోయిన లేదా దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను



2లో...

## కేసీఆర్ ప్రాజెక్టులను కట్టలేరు

**పెండింగ్ ప్రాజెక్టులను మేమే పూర్తి చేస్తాం**

**మనస్పర్ధలు ఉంటే పార్టీలోనే చర్చించుకోవాలి**



# కౌలు రైతుల ఆవేదన

ప్రభాతవార్త-నల్లగొండ : వరుసగా కురుస్తున్న వానలతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెద్దఎత్తున పంటలను నష్టం వాటిల్లింది. పంటనష్టాన్ని వ్యవసాయాధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. పరిహారం అందించే నిమిత్తం క్షేత్రస్థాయిలో ఏఈఓలు రైతువారీగా సర్వేచేపడుతూ వివరాలు నమోదు చేస్తున్నారు. ఈ ప్రక్రియ మరో రెండు రోజుల్లో ముగియనుంది. ప్రభుత్వం నుంచి పరిహారం వస్తే ఆయా పట్టాదారు బ్యాంకు ఖాతాల్లోనే జమవుతుంది. సర్వేలో కౌలురైతుల పేర్లు నమోదు చేయకపోవడంతో వారు ఆందోళన చెందుతున్నారు.

**క్షేత్రస్థాయిలో ఇలా...**

సర్వే చేస్తున్న అధికారులు సర్వే నంబరు, పట్టాదారు పేర్లు తదితర వివరాలను మాత్రమే నమోదు చేసుకుంటున్నారు. రైతుల్లో ఐదు నుంచి పదిశాతం మంది కౌలుదారులు ఉంటారని వ్యవసాయశాఖ యంత్రాంగం అంచనా వేస్తోంది.

2 లో..

# ఆగని అకాల వర్షాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఏ రోజు ఏ మండలంలో, గ్రామాల్లో వర్షం కురుస్తుందో ఊహించని పరిస్థితి. ప్రభుత్వం కూడా పంటల నష్టాన్ని అంచనా వేసేందుకు ఈ నెల 12 తుది గడువుగా ప్రకటించింది. ఈ నెల 10 వరకు అకాల వర్షాలు కురుస్తాయని ముందుగానే వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో ప్రభుత్వం 12 వరకు సర్వే గడువును పొడిగించింది. ఈ క్రమంలో రైతులు, అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటున్నారు. మబ్బులు కమ్ముకుంటున్న తరుణంలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అయినప్పటికీ వర్షాలకు నష్టం వాటిల్లక తప్పడం లేదు. ఐకెపి కేంద్రాలకు రైతులు తరలించిన ధాన్యం నీటి పాలవుతుంది. కేంద్రాల నిర్వాహకులు, అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ భారీ వర్షం కురిసినప్పుడు మాత్రం ధాన్యం రాశులు జలమయం అవుతున్నాయి. కొన్ని చోట్ల ధాన్యం నీటి ప్రవాహానికి కొట్టుకుపోయింది. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో ఈ యాసంగి సీజన్‌లో అధికారులు 287 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. నిత్యం రైతులు ధాన్యాని న్ కేంద్రాలకు తరలించడం, వర్షాలు పడడం, ధాన్యం తడిసి ముద్దవడం పది రోజులుగా పరిపాటిగా మారింది. జిల్లాలోని పలు మండలాల్లో ఐకెపి కేంద్రాలు లోతట్టు ప్రాంతాల్లో ఉన్నాయి. అకాల వర్షాలు కురవగానే ధాన్యం నీట మునుగుతుంది. ధాన్యపు రాశులపై పట్టాలు కప్పుతున్నారు. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ జరిగే నష్టం జరుగుతూనే ఉంది. హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో రైతులు అదునులో నాట్లు వేశారు. సకాలంలో పంట చేతికొచ్చింది. కొందరు రైతులు ధాన్యాన్ని మధ్య దళారీలకు అమ్మగా మరి కొందరు మిల్లులు, మార్కెట్‌కు తరలించారు. అకాల వర్షాలు కురిసినప్పటికీ పెద్దగా రైతులు నష్టపోలేదు. బుధవారం కురిసిన అకాల వర్షానికి మునగాల మండల పరిధిలోని ఐకెపి కేంద్రంలో ధాన్యం తడిచింది. రేపాల, విజయరాఘవపురం, నరి స్ంహులగూడెం, సీతానగరం గ్రామాలకు కలిపి ఒకే ఐకెపి కేంద్రాన్ని ఏర్పాటు చేయగా వర్షానికి నీరు చేరి తడిచింది. అదే విధంగా తాడ్వాయి పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడవడంతో కలెక్టర్ వెంకట్రావ్ కేంద్రాన్ని సందర్శించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో అదునులో యాసంగి వ్యవసాయ పనులు ప్రారంభించకపోవడంతో పంట చేతికి రావడంలో జాప్యం జరిగింది. ఈ నేపథ్యంలో అకాల వర్షాలు, వడగండ్లు, ఈదురుగాలులు రావడంతో రైతులు అయోమయంలో పడ్డారు. దొడ్డు రకం ధాన్యం పండించిన రైతులు కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారు. సన్న రకం ధాన్యాన్ని మార్కెట్, మిల్లులకు తరలించడంతో రైతులకు ప్రయోజనం కలిగింది. సూర్యాపేట జిల్లాలోని చివ్వెంల, అర్వపల్లి, నూతనకల్, నాగారం, ఆత్మకూరు(ఎస్), పెన్‌పహాడ్, మద్దిరాల, మునగాల తదితర మండలాల్లో పలు గ్రామాల్లో లోతట్టు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాల్లో ధాన్యం నీట మునిగింది. అపార నష్టం వాటిల్లింది. దీంతో అధికారులు కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులు, మార్కెట్‌కు తరలించే కార్యక్రమాన్ని చేపట్టారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న కొనుగోలు కేంద్రాలను అనువైన చోటుకు తరలించి రైతులు ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కలెక్టర్ వెంకట్రావ్ అధికారులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అనువైన ప్రాంతాలకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తరలించాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మార్కెట్‌కు, మిల్లులకు తరలించాలని వర్షానికి తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇక ముందు ఇలాంటి సమస్యలు ఉత్పన్నమైనప్పటికీ అధిగమించేందుకు అధికారులు ముందస్తు ప్రణాళికతో ఉండాలని లేని పక్షంలో జరగాల్సి ందంతా జరిగిపోతుందని రైతులు పేర్కొంటున్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, గిట్టుబాటు ధర కల్పిస్తామని ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులకు హామీ ఇచ్చారు. నష్టపరిహారం మంజూరు విషయమై ప్రభుత్వం నుండి స్పష్టత రాలేదు. మార్చి నెలాఖరులో రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో అకాల వర్షాలు, వడగండ్లు, ఈదురుగాలులకు దెబ్బతిన్న పంటలకు ఎకరానికి రూ. 10 వేలు నష్టపరిహారం ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ నేటికీ అందలేదని పలువురు రైతులు అంటున్నారు. వెంటనే రైతులకు నష్టపరిహారం మంజూరు చేయాలని ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి పొడి ధాన్యంతో సమానంగా రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని పలు పార్టీల నాయకులు కోరుతున్నారు. ఇక నుండి ముందస్తు ప్రణాళికతో వ్యవసాయ పనులు ప్రారంభించి మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేస్తే తప్ప జాప్యం జరిగితే అకాల వర్షాలు, ఈదురుగాలులకు రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది.

# సిసి కెమెరాలతో నేరాలకు చెక్

**- ఎస్‌పి రాజేంద్రప్రసాద్**

**గరిడేపల్లి, మే 4, ప్రభాతవార్త**

గ్రామాల్లో, పట్టణాల్లో సిసి కెమెరాలను ఏర్పాటుచేయటం ద్వారా నేరాలకు చెక్ పెట్టే అవకాశం ఉంటుందని సూర్యాపేట జిల్లా ఎస్‌పి రాజేంద్రప్రసాద్ అన్నారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలోని మెయిన్‌రోడ్డులో స్థానికుల సహకారంతో ఏర్పాటుచేసిన సిసి కెమెరాలను గురువారం జిల్లా ఎస్‌పి రాజేంద్రప్రసాద్ ప్రారంభించా రు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు సిసి కెమారాలతో నేరం చేసిన వారిని పట్టుకునేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎన్నో కేసుల చేదనలో సిసి కెమెరాల పాత్ర ఉందని తెలిపారు. ఇటివల గరిడేపల్లిలో రాత్రి సమయంలో ఒక



వ్యక్తి డీకొని వెళ్లిన గుర్తుతెలియన వాహనాన్ని సిసి కెమెరా సహాయంతో పట్టుకున్నట్లు తెలిపారు. నేరం జరిగేదానికంటే నేరాలు జరగకుండా అదుపులో ఉంచేందుకు సిసి కెమెరాలు దోహదపడుతాయన్నారు. ఇలాంటి సిసి కెమెరాలు ఏర్పాటుకు పోలీసులకు సహకరించిన ప్రజలకు, వ్యాపారస్తులను ఆయన అభినందించారు. కేవలం మెయిన్‌రోడ్డుపైనే కాకుండ ప్రతి దుకాణం ముందు లోపలి భాగంలో, బయట భాగంలో సిసి కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలని, అంతేకాకుండ గ్రామాల్లోని ప్రధాన వీధులలో కూడ సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలంతా మనోధైర్యంతో ఉండవచ్చన్నారు. అనంతరం గరిడేపల్లి నుంచి బదిలీ అయిన కొండల్‌రెడ్డి బాగా పనిచేశారని సౌమ్యంతో ప్రజలందరి అభిమానా న్ని చూరగొన్నారన్నారు. పోలీసుశాఖ ఆదేశాలను అమలుచేస్తు సమర్థవ ంతంగా పనిచేశారని తెలిపారు. ఈసందర్భంగా ఆయన కొండల్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో మాజి జడ్‌పిటిసి పెండెం శ్రీనివాస్‌గౌడ్, మాజి మార్కె ట్ కమిటి ఛైర్మన్ కడియం వెంకటరెడ్డి, సర్పంచు త్రిపురం సీతారాంరెడ్డి, మార్కెట్ కమిటి డైరక్టర్ పెండెం వీరయ్యగౌడ్, భీమపంగు శ్రీను, పిట్ట బాబుతో పాటు వివిధ పార్టీల నాయకులు, వ్యాపారస్తులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిఈఐఆర్ ద్వారా 50ఫోన్లు బాధితులకు అందజేత

త్వరితగతిన పట్టుకోవడానికి సిఈఐఆర్ అనే వెబ్‌సైట్‌లో సంబంధిత వివరాలను నమోదు చేసుకున్నట్లయితే అలాంటి మొబైల్స్‌ను ఈపోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని ఎస్‌పి తెలిపారు. ఈపోర్టల్ నిర్వహణకు సంబంధించి అన్ని పోలీస్ స్టేషన్లనందు అధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈపోర్టల్ ద్వారా ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, ఎవరైతే వినియోగదారులు వారి పోయిన మొబైల్స్ వివరాలను ఈ రిపోర్టర్‌లో నమోదు చేసుకోవడం వల్ల సులువుగా గుర్తించడం జరుగుతుందని తెలిపారు.

**ఎలా పనిచేస్తుంది...**

కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సిఈఐఆర్) ప్రవేశపెట్టింది. ఇందుకోసం డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.సిఈఐఆర్.గౌ.ఇన్ వెబ్‌సైట్‌లో లాగిన్ కావాలి. అందులో రిక్వెస్ట్ పర్ బ్లాకింగ్ లాస్ట్/స్టోలెన్ మొబైల్ లింక్ కనబడుతుంది. దానిపై క్లిక్ చేయాలి. పోయిన చరవాణిలోని నంబర్లు, ఐఎంఈఐ నంబర్లు, కంపెనీ పేరు, మోడల్, కొన్న బిల్లు అప్లోడ్ చేయాలి. మొబైల్ ఏరోజు ఎక్కడ పోయింది. రాష్ట్రం జిల్లా, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వివరాలు నమోదు చేయాలి. చివరగా వినియోగదారుడి పేరు, చిరునామా, గుర్తింపు కార్డు, ఈమెయిల్ ఐడి, ఓటిపి (ఓటిపి) కోసం మరో చరవాణి నంబర్ ఇవ్వాలి. ఇదంతా పూర్తయిన తర్వాత ఒక ఐడి నెంబర్ వస్తుంది. సంబంధిత ఐడి ఫోన్ స్టేటస్ తెలుసుకోవచ్చు. మొబైల్ ఏ కంపెనీ అయినా సిఈఐఆర్ విధానం ద్వారా ఫోన్ పనిచేయకుండా చేస్తుంది. చరవాణి దొరికిన తర్వాత వినియోగదారుడు అదే వెబ్‌సైట్‌లో వెళ్లి అన్‌బ్లాక్ /ఫౌండ్ మొబైల్ అనే లింక్‌పై క్లిక్ చేయాలి. ఐడి నమోదు చేయగానే ఫోన్ అన్ బ్లాక్ అవుతుంది. చరవాణి పోయిన వెంటనే తమ పరిధిలోని పోలీసులకు సమాచారం అందించాలని సిఈఐఆర్ అప్లికేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈసందర్భంగా సాంకేతికతను ఉపయోగించి మొబైల్ ఫోన్లను వెతికి పట్టుకొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన టూటౌన్ ఎస్‌ఐ రాజశేఖర్ రెడ్డి, సిబ్బంది బాలకోటి, శంకర్లను ఎస్‌పి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రొబేషనరీ ఐపిఎస్ శేషాద్రినిరెడ్డి, అడిషనల్ ఎస్‌పి కెఆర్‌కె ప్రసాదరావు, నల్లగొండ డిఎస్‌పి నర్సింహారెడ్డి, ఎస్‌ఐ రాజశేఖర్ రెడ్డి, బాలకోటి, శంకర్ పాల్గొన్నారు.

# కౌలు రైతుల ఆవేదన

**(మొదటి పేజీ తరువాయి..)**

అనధికారికంగా అంతకంటే ఎక్కువగా ఉంటారు.

**చొరవ తీసుకోవాలి..**

స్థానికంగా పట్టాదారులు, కౌలుదారులు ఒప్పందం కుదుర్చుకోవాలని వ్యవసాయశాఖ అధికారులు సూచిస్తున్నారు. ఇందుకు కొంతమంది పట్టాదారులు అంగీకారం తెలుపుతున్నారు. అకాల వర్షాలతో తల్లడిల్లుతున్న అన్నదాతలకు అండగా నిలిచేందుకు రైతుబంధు సమన్వయ సమితీలు చొరవ చూపాల్సి న అవసరం ఉంది. ముఖ్యంగా పట్టాదారులు, కౌలుదారుల మధ్య ఒప్పందాలు కుదిర్చి వాస్తవ సాగుదారులకు పరిహారం అందించేందుకు కృషి చేయాలి

**ఆదేశాలు రాలేదు..**

ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా సర్వేచేస్తున్నాం. పంటసాగు విస్తీర్ణం నమోదు పోర్టల్‌లో నమోదైన వివరాల ఆధారంగా సర్వే నంబర్ల వారీగా నష్టపోయిన రైతుల వివరాలు నమోదు చేస్తున్నాం. కౌలుదారుల వివరాలు నమోదు చేయాలన్న ఆదేశాలు రాలేదు. ప్రస్తుతం గ్రామాల వారీగా ఏఈఓలు కౌలు రైతుల వివరాలు సేకరిస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఆదేశాలిస్తే నమోదు చేస్తామని అధికారులు చెబుతున్నారు.

# కేసీఆర్ ప్రాజెక్టులను కట్టలేడు

**పెండింగ్ ప్రాజెక్టులను మేమే పూర్తి చేస్తాం**

**మనస్పర్ధలు ఉంటే పార్టీలోనే చర్చించుకోవాలి**

**నల్లగొండ టౌన్, మే 4 ప్రభాతవార్త**

కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నంత సేపు తెలంగాణలో ఏ ప్రాజెక్టులు కట్టలేడని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సీఎల్పీ కుందూరు జానారెడ్డి స్పష్టం చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని తెలిపారు. అదే విధంగా మరో ఏడు లక్షల ఎకరాలకు సాగు నీరు అందిస్తామన్నారు. కాంగ్రెస్ హయాంలో ఉమ్మడి జిల్లాకు 14 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. 8 సంవత్సరాలుగా కెసిఆర్ ప్రభుత్వం కనీసం కాలువలు కూడా తవ్వలేదని, పేద ప్రజలకు ఒక్క ఇళ్లు కూడా ఇవ్వలేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామన్నారు. నాయకుల మధ్య ఎన్ని మనస్పర్ధలు ఉన్నా పక్కనపెట్టి నాయకులు, కార్యకర్తలు పార్టీ కోసం పనిచేయాలన్నారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండలో జరిగిన నిరుద్యోగ సభను విజయవంతం చేసినందుకు నిరుద్యోగులు, కార్యకర్తలు, నాయకులకు అభినందనలు తెలిపారు. అదే విధంగా ఈ నెల 8న హైద్రాబాద్‌లోని సరూర్‌నగర్‌లో జరిగే నిరుద్యోగ నిరసన గర్జన సభకు ఎఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ హాజరవుతున్నందున నిరుద్యోగులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్, ప్రధాన కార్యదర్శులు కొండేటి మల్లయ్య, పున్నా కైలాష్‌నేత, నాయకులు తండు సైదులుగౌడ్, డిసిసి జిల్లా అధ్యక్షుడు శంకర్‌నాయక్, వైస్ ఎంపిపి జిల్లేపల్లి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడవ రోజుకు చేరిన పంచాయతీ కార్యదర్శుల సమ్మె

**వంటావార్పుతో వినూత్నరీతిలో నిరసన**

**కట్టంగూర్, మే 4 ప్రభాతవార్త**



మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న దీక్షలు గురువారం నాటికి ఏడవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు టెంట్ కిందనే వంటా వార్పు ద్వారా వినూత్నరీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు శిగ శ్రీను, ఉపాధ్యక్షులు నాయకులు వడ్లకొండ అశోక్‌లు మాట్లాడుతూ ప్రతి అభివృద్ధి కార్యక్రమం వెనుక పంచాయతీ కార్యదర్శుల కృషి ఎంతో ఉందని, ఇటీవల నీతి ఆయోగ్ సంస్థ విడుదల చేసిన అటవీ శాతం రిపోర్టులో కూడా 24 నుండి 33 శాతానికి మెరుగుపడటం, పల్లె ప్రగతి ముందుకు తీసుకు పోవడంలో, గ్రామానికి సంబంధించిన రికార్డుల నిర్వహణలో, ప్రతి ఇంటికి స్వచ్ఛ జలాలను అందించటంలో ఇలా ప్రతి పనిని పంచాయతీ కార్యదర్శికి బాధ్యతను అప్పజెప్పినప్పుడు అన్ని పనులను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈసందర్భంగా సిఎం కెసిఆర్‌ను వేడుకునేది తమను అసెంబ్లీ సాక్షిగా మీరు చెప్పిన విధంగా రెగ్యులర్ చేయాలని, ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో జి. శివ, అనిల్, వీపూరి రవీందర్, జనార్ధన్, సంతోష్, సురేష్, వెంకటేష్, ఉపేందర్, సైదులు, తన్వీ, రేణుక, కర్నాటి సుష్మ, సంధ్య, కల్పన పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో

మునగాల, మే 4 ప్రభాతవార్త

మండలంలోని నర్సింహులగూడెంలోని ఐకెపి, విజయరాఘవపురంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం కోదాడ ఆర్డీవో ఎల్. కిషోర్‌కుమార్, తహసీల్దార్ జవహర్ నాయక్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సింహులగూడెం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో మాట్లాడుతూ రైతులందరూ ధాన్యం ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి అమ్ముకోవాలన్నారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులెవరై అధైర్యపడవద్దన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించి ధాన్యంలో తాలు లేకుండా చూసుకోవాలని, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతులు ధాన్యపు రాశులను పట్టాలతో కప్పి ఉంచాలన్నారు. అనంతరం మండల



కేంద్రంలోని నాగార్జున రైస్ మిల్లును తనిఖీ చేశారు. వర్షాలు కురుస్తున్నందున ఎప్పటికప్పుడు ధాన్యం దిగుమతి చేసుకోవాలని మిల్లు యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి బి. అనిల్‌కుమార్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సుంకరి అజయ్‌కుమార్, ఐకెపి, పిఎసిఎస్ సిబ్బంది, ఏపీఎం, రైతులు పాల్గొన్నారు.

## ఇందిరా అనాధాశ్రమంలో అన్నదానం

మునగాల, మే 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆకుపాముల గ్రామానికి చెందిన గూటి నరేష్ - నవ్య దంపతుల కుమార్తె కారుణ్యశ్రీ పుట్టిన రోజు సందర ్భంగా గురువారం మండల పరిధిలోని ముకుందాపురం శివారులో గల ఇందిరా అనాధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత నరేష్ మాట్లాడుతూ తమ కుమార్తె పుట్టిన రోజు సందర్భంగా ఇలా ఆశ్రమంలో ఉన్న అనాధలకు, మానసిక వికలాంగులకు, వృద్దులకు అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందని, ఇలా ప్రతి ఒక్కరు తమ కుటుంబంలో జరిగే వేడుకల సందర్భంగా ఆశ్రమంలో అన్నదానం చేసి వారికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బక్క నాగేశ్వరరావు,



కాసాని వెంకటనారాయణగౌడ్, చిరంజీవి, చిరు, అబ్బుల్, సతీష్, సాయి, ఉపేందర్, సీతయ్య, ఆశ్రమ నిర ్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తరుగు ఎక్కువ తీస్తున్నారంటూ రైతుల ఆవేదన

కోదాడ రూరల్, మే 4 ప్రభాతవార్త



గత కొద్ది రోజులుగా కురుసు ్తన్న అకాల వర్షాలకు కల్లాల్లోని ధాన్యం ఐకెపి సెంటర్లకు తరలించిన ధాన్యం తడిచిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. దీనికి తోడు రైస్ మిల్లులకు తీసుకెళ్లిన ధాన్యం మిల్లర్లు తరుగులు ఎక్కువగా తీస్తున్నారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము తీసుకువచ్చిన ధాన్యంలో తేమ ఎక్కువ లేకపోయినా మంచి నాణ్యత కలిగి ఉన్నప్పటికీ మిల్లర్లు అన్యాయంగా కి ్వంటాకు 3-4 తేమ పేరిట తరుగులు చూపిస్తున్నారని ఆరోపిస్తున్నారు. మున్సిపల్ పరిధిలోని తమ్మరబండపాలెం గ్రామ శివారులో గల ఒక మిల్లులో తమ ధాన్యంలో ఎక్కువ తరుగులు తీసివేశారంటూ బుధవారం రాత్రి రైతులు మిల్లు యాజమాన్యంతో గొడవకు దిగారు. దీంతో యాజమాన్యం తాము ప్రభుత్వ నిబంధనల మేరకే తరుగులు తీస్తున్నామని, నాణ్యతతో ఉన్న ధాన్యానికి ఎలాంటి తరుగులు తీయడం లేదని రైతులకు నచ్చజెప్పారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కల్పించుకుని రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

## నగదు రహిత లావాదేవీలపై అవగాహన

నడిగూడెం, మే 4 ప్రభాతవార్త



జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత, నగదు రహిత లావాదేవీలపై గురువారం నడిగూడెంలో అవగాహన కల్పించారు. మునగాల కేంద్ర సహకార బ్యాంకు జనరల్ మేనేజర్ వీరయ్య మాట్లాడుతూ డిజిటల్ లావాదేవీలను ఏ విధంగా నిర్వహించాలో రైతులకు వివరించారు. నగదు రహిత లావాదేవీల ప్రాముఖ్యతను తెలియజేశారు. రోజు రోజుకు బ్యాంకింగ్ వ్యవస్థలో వినూత్న మార్పులు వస్తున్న నేపథ్యంలో రైతులు వాటిపై అవగాహన పెంచుకోవాలన్నారు. రైతుల సందేహాలను నివృతి చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఓ రమాదేవి, సీఈవో యలమందరావు, రైతులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలి: పిల్లుట్ల

కోదాడ టౌన్, మే 4 ప్రభాతవార్త



ఆరుగాలం శ్రమించి వరి పండించిన రైతుల వద్ద ధాన్యాన్ని తరుగు పేరిట దోపిడి చేస్తున్న వైనాన్ని నివారించి రైతులను ఆదుకోవాలని బిఎస్పీ కోదాడ నియోజకవర్గ ఇంచార్జి పిల్లుట్ల శ్రీనివాస్ కోరారు. గురువారం స్థానికంగా ఉన్న రైస్ మిల్లులో తేమ పేరిట టిక్కీకి 3 నుండి 5 కెజిలు తగ్గిస్తున్నారన్న రైతుల ఫిర్యాధు మేరకు సంబంధిత రైస్ మిల్లుల వద్దకు వచ్చి విషయాన్ని పరిశీలించినట్లు తెలిపారు. వాస్తవంగా పరిశీలన సమయంలో మిల్లు ఆవరణలోని వాహనాలలోని రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని పరిశీలించగా నిబంధనల మేరకే ఉన్నప్పటికీ బుధవారం మొగలాయికోట గ్రామస్తుల వద్ద తేమ పేరు మీద మిల్లు యాజమాన్యం కోత విధించిందన్నారు. తక్షణమే ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు స్పందించి రైతులు దోపిడికి గురి కాకుండా కాపాడాలని ఆయన కోరారు. తేమ పేరిట, నాణ్యత పేరిట రైతుల వద్ద సేకరించే ధాన్యంలో మిల్లర్లు కోతలు విధించినట్లయితే బిఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని ఆయన తెలిపారు.

## ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ఎంపిపి కవితరెడ్డి

కోదాడ రూరల్, మే 4 ప్రభాతవార్త



పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఎస్ఆర్ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్‌ను గురువారం మండల పరిషత్ అధ్యక్షురాలు చింతా కవిత రాధారెడ్డి ప్రారంభించారు. రంగుల రాట్నం, ట్రైన్, షాపింగ్ మాల్స్, ఫుడ్ కోర్టును పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కందుల కోటేశ్వరరావు, నిర్వాహకులు రోజా, యూత్ అధ్యక్షుడు ఇమ్రాన్‌ఖాన్, ఉపాధ్యక్షుడు అభిదర్‌నాయుడు, ఏసు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో గేదె మృతి

మునగాల, మే 4 ప్రభాతవార్త



మండల పరిధిలోని కృష్ణానగర్ గ్రామంలో ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతంతో గేదె మృతి చెందిన గురువారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు కొండ స్వామికి చెందిన గేదె మేతకు వెళ్లిన క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతానికి గురై మృతి చెందినట్లు భాదిత రైతు తెలిపారు. మృతి చెందిన గేదె విలువ సుమారు రూ. 2 లక్షల వరకు ఉంటుందని, ప్రభుత్వం నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని కోరారు.

## నష్టపరిహారం అందజేయాలని డిమాండ్

నడిగూడెం, మే 4 ప్రభాతవార్త

అకాల వర్షాలు, ఈదురుగాలులకు పంటలు, పండ్ల తోటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయినందున పరిహారం చెల్లించాలని బిజెపి వాణిజ్య సెల్ జిల్లా కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో అధికారులు పర్యటించి తడిసిన ధాన్యం వివరాలను సేకరించాలన్నారు. ఐకెపి కేంద్రాల్లో ధాన్యపు రాశులు జలమయమైనందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంట నీటి పాలవుతున్నందున తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసుకుని గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. ధాన్యానికి ఎకరానికి రూ. 10 వేలు నష్టపరిహారం అందజేసి రైతులను ఆదుకోవాలన్నారు. గతంలో ముఖ్యమంత్రి ప్రకటించిన నష్టపరిహారం నేటికీ ఇవ్వలేదని రైతుల ఇబ్బందులను గురి ్తంచి వెంటనే పరిహారం మంజూరు చేయాలని కోరారు.

## 7వ రోజుకు చేరిన పంచాయితీ కార్యదర్శుల సమ్మె

నడిగూడెం, మే 4 ప్రభాతవార్త

మండలంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పంచాయితీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె గురువారం 7వ రోజుకు చేరింది. సర్వీస్ క్రమబద్ధీకరణ విషయంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందని పంచాయితీ కార్యదర్శులు వాపోతున్నారు. వారం రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమంటున్నారు. పంచాయితీ కార్యదర్శుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని పలు రాజకీయ పక్షాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. వారి సమ్మెకు సంఘీభావం తెలిపారు. గ్రామాల్లో పనులు స్తంభిస్తున్నందున అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులు సాఫీగా జరిగేలా చర్యలు చేపడుతున్నారు. ఈ సమ్మెలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## టెలి లా సర్వీసెస్ ప్రోగ్రాంపై అవగాహన

నడిగూడెం, మే 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని చెన్నకేశవాపురం గ్రామంలో గురువారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన టెలి లా సర్వీసెస్ ప్రోగ్రాంపై అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నందున గ్రామీణ ప్రాంతాల ప్రజలకు తెలియపరిచేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు అన్నారు. వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వ అడ్వొకేట్స్ తో ఉచితంగా పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ ప్రోగ్రాం ఉద్దేశ్యాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

## గీత కార్మిక సహకార ఆర్థిక సంస్థ కార్పోరేషన్ చైర్మన్‌గా పల్లె రవికుమార్‌గౌడ్

మర్రిగూడ, మే 4 ప్రభాతవార్త

మునుగోడు నియోజకవర్గానికి చెందిన సీనియర్ జర్నలిస్టు పల్లె రవికుమార్‌గౌడ్‌ను రాష్ట్ర గీత కార్మిక సహకార ఆర్థిక సంస్థ కార్పోరేషన్ చైర్మన్‌గా నియమిస్తూ గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. నియోజవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తున్న రవికుమార్‌గౌడ్ సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆయనను గీత కార్మిక సహకార ఆర్థిక సంస్థ కార్పోరేషన్ చైర్మన్‌గా నియమించారు. ఆయన నియామకం పట్ల నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, గీత కార్మికులు, జర్నలిస్టులు హర్షం వ్యక్త ం చేస్తూ అభినందనలు తెలిపారు.

## గౌడ అన్నల ఆధ్వర్యంలో మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

పెన్‌పహాడ్, మే 4, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గీత కార్మికులకు వృతి రిత్యా ప్రమాదం సంభవించి మృతి చెందిన కుటుంబాలకు బరోసా కల్పించేందుకు 5 లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పించగా మండల పరిధిలోని లింగాల గ్రామంలోని గౌడన్నల ఆధ్వర్యంలో గురువారం గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్, స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, మంత్రి శ్రీనివాస్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీత కార్మికులకు ప్రమాద బీమా పథకాన్ని అమలుపరిచినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంగం నాయకులు మామిడి కృష్ణయ్యగౌడ్, యువ నాయకులు గుండు సతీష్, గుండు మణిదీప్, మామిడి సైదులు, మామిడి అరవిందు, కార్మిక విభాగం అద్యక్షులు రణపంగ సైదులు, మండల మహిళా నాయకురాలు గార్లపాటి స్వర్ణ, నల్లపు శ్రీనివాస్, రణపంగ నర్సయ్య, షేక్ మహబూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎంపీటీసీ దాని పుష్ప పిలిప్ పెళ్లి రోజు వేడుకలు

ఆలేరు, మే 4, ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు బహదూర్ పేటకు చెందిన మాజీ ఎంపీటీసీ మదాని పుష్ప పిలిప్ పెళ్లిరోజు వేడుకలు వార్డు కౌన్సిలర్ రాయపురం నర్సింహులు ఆధ్వర్యంలో తన నివాసంలో గురువారం రోజున దంపతులకు కేక్ కట్ చేసి శాలువాలతో సత్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సెక్రటరీ జెనరల్ కుండే సంపత్, వార్డు అద్యక్షులు వస్పరి బాలయ్య, సింగల్ విండో డైరెక్టర్ కుళ్ల వెంకటేష్, దొంతుల ఎల్లేష్, యూత్ అద్యక్షులు పల్లె మహేష్, కుళ్ల శ్రీశైలం, రాయపురం శేఖర్, సంగి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి: ఎంపీపీ నెమ్మాది బిక్షం

పెన్‌పహాడ్, మే 4, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో రహదారుల అభివృద్ధికి కృషి చేస్తుందని ఎంపీపీ నెమ్మాది బిక్షం అన్నారు. గురువారం మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి గ్రామం నుండి లింగాల గ్రామం వరకు మట్టి రోడ్డు నిర్మాణానికి సీడీపీ నిధులు 5 లక్షలు మంజూరు కాగా నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే ప్రతి రహదారులు బాగుపడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీసాల రమణ దేవయ్య, బీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు దొంగరి యుగేందర్, పీఏసీఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, నాయకులు దనియాకుల సత్యనారాయణ, ఎగ్గడి మురళి, మీసాల లచ్చయ్య, మీసాల లింగయ్య, మామిడి శోభన్ బాబు, పొడపంగి ప్రసాద్, యగ్గడి రంగయ్య, మధు, నరేందర్, శేకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతలను పూజించుకోవాలి



పెన్‌పహాడ్, మే 4, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో నిర్వహించిన నాబిశిల ప్రతిష్ట మహోత్సవం, శ్రీ అభయాంజనేయస్వామి ద్వజ స్తంబం, శ్రీ గణపతి ఒంటె వాహన ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్యయాదవ్ ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఊరికి ఎటువంటి శని ప్రభావం ఉండకుండా ఊరిలో అందరూ బాగుండాలి అని గ్రామ దేవతలను పూజిస్తారు అని అన్నారు. అందరికి ఆ దేవతల దీవెనలు ఎప్పుడు ఉండాలని అన్నారు.

## చీదేళ్లలో ఘనంగా నాభిశిల విగ్రహ ప్రతిష్ట పూజలు

### మంత్రి సహకారంతో అన్నదానం

పెన్‌పహాడ్, మే 4, ప్రభాతవార్త:



మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో నాబిశిల, అభయాంజనేయ స్వామి, ద్వజ స్తంబం, గణపతి ఒంటె వాహన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని గురువారం వేదపండితులు వారణాసి బాష్కర శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, గర్క పూజలు, కళాహోమాలు, కామాదేను దర్శనం, పూర్ణహ్రూతి, వేధాశీర్వచనం నిర్వహించిన అనంతరం ద్వజ స్తంబం, నాబిశిల ప్రతిష్టాపన చేశారు. అనంతరం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ఎంపీపీ నెమ్మాది బిక్షం ప్రారంబించారు. నిర్వాహకులు సరైన ప్రణాళిక లేకపోవడంతో అన్నదానం వద్ద భోజనం కోసం విచ్చేసి వారు క్రమ శిక్షణా లేకుండా ఎగబడ్డారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరెడ్డి, సీతారంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, ఉపసర్పంచ్ బిబీగా గోపి, గ్రామశాఖ అధ్యక్షులు కీర్తి వెంకట్‌రావు, నాయకులు గుర్రం అమృతారెడ్డి, నాలాబోలు లింగారెడ్డి, వెన్న గోపిరెడ్డి, జాలా సైదులు, గొట్టిపర్తి నాగరాజు, సంతు, మురళి, సురేష్‌రెడ్డి, కీర్తి యలవంచి, ఆవుల అంజయ్య, పందుల నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

ఆలేరు, మే 4, ప్రభాతవార్త:



న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ మాజీ ప్రజా ప్రతినిధుల పోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకవరం మోహన్‌రావు అన్నారు. గురువారం 7వ రోజున చేస్తున్న పంచాయితీ కార్యదర్శులు సమ్మెకు మద్దతు పలికి ఈ సందర్భంగా మాట్లడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షులు జూలుకుంట్ల రాంగోపాల్ రెడ్డి, తెలంగాణ ఆర్టిఐ పోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఖుర్షీద్ పాషా, బాలు, మధు తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్యను విమర్శించే స్థాయి బీఆర్ఎస్ పార్టీకి లేదు

ఆలేరు, మే 4, ప్రభాతవార్త:



ఆలేరు నియోజకవర్గంలో సీఎల్పీ నేత బట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర ఆలేరు మున్సిపల్ పరిధిలో జరిగిన కార్నర్ సమావేశంకు బారీ జన సమీకరణను చూసి బీఆర్ఎస్ పార్టీ నాయకులు మతిస్థిమితం కోల్పోయి ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య విమర్శించడం సిగ్గుచేటు అని 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కౌన్సిలర్ అంగడి ఆంజనేయులు పేర్కొన్నారు. గురువారం స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ మండల గుట్ట మండల అద్యక్షులు కర్రే వెంకటయ్య మల్లాపూర్ గ్రామ పంచాయితీ సర్పంచిగా ఉన్న మీరు ఎట్లా కోట్ల రూపాయలకు పడగలుగుతారని ప్రశ్నించారు. అది ప్రజల సొమ్ము కాదా అని విమర్శించారు. మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీలు ఆర్థిక సహాయాలు, 4 అంబులెన్స్ సేవలు నిరుపేద కుటుంబాలకు సేవలు చేస్తుంటే, నియోజకవర్గం ప్రజలు అంతా బారీ ఎత్తున సేవలకు మంత్రముగ్దులై జననీరాజానాలు పడుతుంటే బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఓర్వలేక పోతున్నారని, అయిలయ్యను విమర్శిస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఊరుకోమని ఖబర్దార్ బీఆర్ఎస్ నాయకుల్లారా అని హెచ్చరించారు.

## తూఫ్రాన్‌పేటలో గాంజాను విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

### 2 కిలోల గంజా స్వాదీనం

చౌటుప్పల్, మే 4 ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలో నిషేదిత గాంజాను విక్రయిస్తున్న వ్యక్తిని పోసులు గురువారం అరెస్టు చేసి అతడి నుంచి 2 కిలోల నిషేదిత గంజాను స్వాదీనం చేసుకున్నట్లు పోలీస్ ఇన్స్‌పెక్టర్ మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. నల్లగొండ జిల్లా ప్రకాశం బజార్‌కు చెందిన మహ్మద్ మునవర్‌ఖాన్(32) హైద్రాబాద్‌లో గుర్తు తెలియని వ్యక్తి నుంచి 2 కిలోల నిషేదిత గంజాను కిలోకు రూ.3500ల చొప్పున కొనుగోలు చేసినట్లు తెలిపారు. అక్కడి నుంచి జిల్లా సరిహద్దు ప్రాంతమైన తూఫ్రాన్‌పేటలోని రఫి టీ స్టాల్ వద్దకు వచ్చి గంజాను సేవించాడు. గాంజాను అధిక ధరలకు వంద గ్రాముల గంజాను రూ.500 చొప్పున విక్రయించుకునేందుకు పూనుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ ప్రభాకర్ అక్కడికి చేరుకుని అతడి వద్ద నుంచి నిషేదిత 2 కిలోల గంజాను పట్టుకున్నాడు. ఇద్దరు మధ్య వర్తుల సమక్షంలో పట్టుకున్న గంజాను సీజ్ చేసి అతడి స్టేట్‌మెంట్‌ను నమోదు చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.

## కంటి వెలుగు శిబిరాలకు అపూర్వ స్పందన

బీబీనగర్, మే 4 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రారంబించిన ఉచిత కంటి వెలుగు శిబిరాలకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లబిస్తుందని ఎంపిపి యర్కల సుదాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డిలు అన్నారు. మండలంలోని రుద్రవెల్లి గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డా॥యాదగిరి, ఎంపిటిసి గుంటిమీది అండాలు అశోక్, సర్పంచు మన్నె రాజేందర్, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు, ప్రముఖులు తదితరులున్నారు.

## నారాయణపురం నూతన ఎస్ఐగా రాఘవేందర్

సంస్థాన్‌నారాయణపురం, మే 4 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయనపురం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న వి.యుగేందర్‌గౌడ్‌ను బదిలీ చేస్తూ రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్.చౌహాన్ గురువారం బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు. యుగేందర్‌ను బీబీగనగర్-2 ఎస్ఐగా బదిలీ చేసి అతడి స్థానంలో భువనగిరి రూరల్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న హెచ్.రాఘవేందర్‌ను నియమించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తహసీల్దార్

*కనగల్, మే 4 ప్రభాతవార్త*

మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం తహసీల్దార్ శ్రీనివాస్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో సీరియల్ నెంబర్ విషయంలో ఫిర్యాధు రావడంతో విచారణ నిమిత్తం విచ్చేసిన ఆయన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రంలో 208 మంది రైతులకు గాను 88 మంది రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. 24 లారీల ధాన్యాన్ని ఎగుమతి చేయగా 18 లారీలకు సంబంధించిన నగదు రైతుల ఖాతాల్లో జమ అయిందని, మిగతా ఆరు లారీల ధాన్యమును ట్యాబ్ నమోదు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు తీసుకువచ్చే తమ ధాన్యంలో తాలు లేకుండా చూసుకోవాలన్నారు. సంబంధిత మిల్లుల యాజమాన్యాలతో మాట్లాడి ధాన్యం వెంటనే దిగుమతి చేసుకోవాలని కోరారు. ఆయన వెంట కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

## సీపీఆర్‌తో ప్రాణాలను కాపాడవచ్చు: ఎంపిపి

*నాంపల్లి, మే 4 ప్రభాతవార్త*



స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో గురువారం సిపిఆర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపిపి ఏడదొడ్ల శ్వేతా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రతి పౌరుడు సిపిఆర్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ మధ్యకాలంలో గుండెపోటుతో చనిపోయే వారి సంఖ్య ఎక్కువగా ఉండడంతో దాన్ని అరికట్టడానికి సిపిఆర్ సరైన మార్గమన్నారు. గుండెపోటు వచ్చిన వెంటనే సిపిఆర్ చేస్తే మనిషి బతికే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయన్నారు. సిపిఆర్ ఎలా చేయాలో ఆమె నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషుకుమార్, మండల వైద్యాధికారి ఇక్బాల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొన్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

*నాంపల్లి, మే 4 ప్రభాతవార్త*



మండల పరిధిలోని ముష్టిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవాల్లో భాగంగా గురువారం నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. ఆయన వెంట బిజెపి మండల నాయకులు, గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వైకుంఠదామాల నిర్మాణంలో అలసత్వం వద్దు: జడ్పీ సీఈవో

*మర్రిగూడ, మే 4 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైకుంఠదామాల నిర్మాణంలో అధికారులు అలసత్వం వహించవద్దని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి నంద్యాల ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి కార్యాలయ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లతో ఉపాధి హామీ పథక పురోగతి గురించి చర్చించారు. అనంతరం మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 161లో స్మశాన వాటిక నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. వైకుంఠదామం నిర్మాణంలో అధికారులు అలసత్వం వహించవద్దని హెచ్చరించారు. తక్షణమే నిర్మాణ పనులు చేపట్టాలని, స్మశానవాటికలో బోరు నిర్మాణ పనులు చేపట్టేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. నెల రోజుల్లోగా స్మశానవాటిక నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అదే విధంగా రాజుపేట తండాలో స్మశానవాటిక నిర్మాణం కోసం స్థల సేకరణ చేపట్టాలని మండల అధికారులను ఆదేశించారు. మండలంలో ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని, ఉపాధి హామీ పనుల్లో మండలాన్ని జిల్లాలో ముందంజలో నిలపాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్య పనులు, నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు తదితర కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించా లన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మండలం లో తాగు నీటి ఎద్దడి సమస్య ఏర్పకుండా అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. రానున్న హరిత హారం నాటికి నర్సరీల్లో మొక్కలను సిద్దం చేయాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఇంచార్జి తహసీల్దార్ తారకరామన్, ఎంపీవో ఝాన్సీ, పిఆర్ ఏఈ యశ్వంత్, ఏపీవో వెంకటేశం, సీనియర్ పంచాయితీ కార్యదర్శులు యూసుఫ్, శ్రీనివాస్‌రెడ్డి, మాలతి, భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## సక్రమంగా ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల ధర్నా

*నిడమనూరు, మే 4 ప్రభాతవార్త*



సక్రమంగా ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఆరోపిస్తూ రైతులు మందు డబ్బాలు పట్టుకుని మండల పరిధిలోని ఊట్కూరు స్టేజి వద్ద నల్లగొండ రహదారిపై గురువారం ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి రోజులు గడుస్తున్నా నిర్వాహకులు కొనుగోలు చేయకుండా అలసత్వం వహిస్తున్నారని, దీంతో వర్షాలకు ధాన్యం తడిచి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత 10 రోజులుగా ధాన్యం రాశులు పోసి ఉంచామని, కాంటాలు వేయడం లేదని, కాంటాలు వేసిన ధాన్యం కూడా ఎగుమతి చేయడం లేదని ఆరోపించారు. వర్షానికి తడిసిన ధాన్యాన్ని మిల్లుల వద్ద తేమ శాతం పేరుతో క్వింటాకు 2 నుండి 4 కెజిల వరకు కట్ చేస్తున్నారని రైతులు వాపోయారు. విషయం తెలుసుకున్న నిడమనూరు తహసీల్దార్ ప్రమీల, హాలియా తహసీల్దార్ మంగలు సంఘటనా స్థలానికి చేరుకుని రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో తగిన న్యాయం చేస్తామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు. రైతుల ధర్నాతో రహదారి భారీగా ట్రాఫిక్ నిలిచిపోవడంతో నిడమనూరు, హాలియా ఎస్ఐలు శోభన్‌బాబు, క్రాంతి కుమార్‌లు, సిబ్బంది ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం నర్సింహ, ఏఈవో మహేష్, పోలీస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మహంకాళి పుష్కరఘాట్ వద్ద స్నానానికి వెళ్లి బాలుడి మృతి

*పాలకవీడు, మే 4 ప్రభాతవార్త*



మండలంలోని మహంకాళిగూడెం గ్రామంలో పుష్కరఘాట్ వద్ద స్నానానికి వెళ్లి నీట మునిగి నల్లగొండ జిల్లా చందూరు గ్రామానికి చెందిన మహ్మద్ అఫ్రాజ్(14) బాలుడు మృతి చెందిన విషాద సంఘటన గురువారం చోటుచేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా చందూరు గ్రామానికి చెందిన మహ్మద్ హఫీజ్ జానీబేగ ంలకు ఇద్దరు కుమారులు కాగా వారిలో మహ్మద్ అఫ్రాజ్ కుమారుడని, చందూరు పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడని తెలిపారు. గురువారం పాలకవీడు మండలం జాన్‌పహాడ్ దర్గా గ్రామంలో మహ్మద్ అఫ్రాజ్ చిన్నమ్మ రఫియా సైదులు బాబా వద్ద నిర్వహించిన కందూరు కార్యక్రమానికి తన తల్లి జానీబేగం, ఇతర బంధువులతో కలిసి వచ్చాడని తెలిపారు. దర్శనానికి ముందు వచ్చిన వారంతా నదీ స్నానం కోస ం మహంకాళిగూడెం పుష్కంఘాట్ వద్దకు చేరుకుని కొంత మంది కృష్ణానదిలో పడవలో షికారుకు వెళ్లగా మరి కొంత మంది బంధువులతో కలిసి అఫ్రాజ్ పుష్కర ఘాట్ ఒడ్డున స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి నదిలో పడిపోయాడని, ఈత సరిగా రాకపోవడంతో నీటిలో మునిగిపోయాడని తెలిపారు. బంధువుల ఆర్తనాదాలు చూసి స్థానిక జాలర్లు నీటిలో మునిగిన అఫ్రాజ్‌ను గుర్తించి వెలికితీయగా కొన ఊపిరితో ఉన్నట్లు భావించి చికిత్స నిమిత్తం డక్కన్ పరిశ్రమకు చెందిన 108 వాహనంలో మిర్యాలగూడ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపినట్లు తెలిపారు.

## జెపిఎస్,ఓపిఎస్‌ల శాంతియుత నిరవధిక సమ్మె

*డిండి, మే 4 ప్రభాతవార్త*

డిండి మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జెపిఎస్,ఓపిఎస్ కార్యదర్శులు చేపట్టిన దీక్ష గురువారం నాటికి ఏడవరోజుకు చేరుకుంది. ఈసందర్భంగా పంచాయతీ కార్యదర్శులు వినూత్న రీతిలో వంటవార్పు ద్వారా తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. జేపిఎస్‌లను రెగ్యులర్ చేస్తూ నాలుగు సంవత్సరాల ప్రొహిబిషనరీ కాలాన్నీ సర్వీస్ కాలంగా గుర్తించాలని, ఓపిఎస్‌లను, జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శుల క్యాడర్ స్ట్రెంత్‌ను నిర్ధారించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో మృతిచెందిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలను ఆదుకొని వారికి కారుణ్య నియామకాలను చేపట్టాలని, జిఓ 317వల్ల నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేణు, హరి, నాగేంద్రమ్మ, నవ్య, శ్రీను, వాసు, గిరి, శ్రీను, రాము, రహీమ్, తహీర్, సూర్య, రమేష్, సతీష్, నవీన్, కృష్ణ, విప్లవ్‌రెడ్డి, శ్రీనివాస్, ఉపేందర్, సతీష్, విజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సత్యనారాయణచారి కుటుంబాన్ని పరామర్శించిన జానారెడ్డి

*నిడమనూరు, మే 4 ప్రభాతవార్త*

మండల పరిధిలోని బంకాపురం గ్రామానికి చెందిన తవుడోజు సత్యనారాయణచారి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గురువారం మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యనారాయణచారి మృతి కాంగ్రెస్ పార్టీకి, భాదిత కుటుంబానికి తీరనిలోటన్నారు. వారి కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్, సర్పంచ్ శివమారయ్య, ఉన్నం పెద్ద వెంకటేశ్వర్లు, ఎంపిటిసి రాణి రమేష్, సతీష్, శ్రీరాములు, గుండా లింగయ్య, లక్ష్మీనారాయణ, అలుగుబెల్లి వెంకటరెడ్డి, పోలే రవి, బొజ్జ పుల్లయ్య, గుండం వెంకటేశ్వర్లు, రాయపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలు ఆలయాలు

- అన్నదానం మహాదానం
- సొంత ఖర్చులతో అన్నదానం కార్యక్రమం
- హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి





నేరేడుచర్లటౌన్ మే 4 ప్రభాతవార్త

సంస్కృతి సాంప్రదాయాలకు దేవాలయాలు నిలయాలని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆయన గురువారం నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామపంచాయితీ పరిధిలోని లాల్‌లక్ష్మిపురంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో శ్రీసీతారామ లక్ష్మణ ఆంజనేయ గణపతి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి సొంత ఖర్చులతో అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మా ట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాతనే దేవాలయాల అభివృద్ధి జరుగుతుందని, ఆలయాల ద్వారా సమాజంలో మానవ సంబంధాలు, నైతిక విలువలు పెంపొందుతాయన్నారు. ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. మొదట ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లక్కుమళ్ల జ్యోతి, జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, నేరేడుచర్ల, పాలకీడు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, కిష్టపాటి అంజిరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, సహకార సంఘం చైర్మన్ అనంతు శ్రీనివాస్‌గౌడ్, కల్లూరు సర్పంచ్ పల్లెపంగ నాగరాజు, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎల్లబోయిన లింగయ్య, బిఆర్ఎస్ నాయకులు ఆకుల జగతయ్య, శ్రీను, నందిపాటి హిందుజ, సుదర్శన్, బుడిగ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో పాలన

- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు



నేరేడుచర్లరూరల్ మే 4 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ స్ఫూర్తితో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు అన్నారు. గురువారం నేరేడుచర్ల మండలం మేడారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అంబేద్కర్ విగ్రహానికి ఎంపిపి లకుమళ్ల జ్యోతిభిక్షం, జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబుతో కలిసి శంకుస్థాపన చేసిన సందర్భంగా మా ట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర రాజధాని హైద్రాబాద్‌లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి సచివాలయానికిడాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నామకరణం చేయడం అంబేద్కర్‌పై గల ప్రేమకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ మురళి, సహకార సంఘ చైర్మన్ అనంతు శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎల్లబోయిన లింగయ్య, ఎంపిటిసి మండలి రాజేష్, బిఆర్ఎస్ నాయకులు సుదర్శన్, నంది పాటి హిందుజ, శ్రీను, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# జెపి కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి



హుజూర్‌నగర్‌టౌన్ మే 4 ప్రభాతవార్త

జూనియర్ పంచాయితీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని జూనియర్ పంచాయితీ కార్యదర్శుల జెఏసి నాయకులు కోరారు. గురువారం జూనియర్ పంచాయితీ కార్యదర్శుల రాష్ట్ర జెసి పిలుపుమేరకు పట్టణంలో ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి ఇందిరాసెంటర్‌లో మానవ హారం ఏర్పాటు చేసి శాంతియుత నిరసన దీక్ష చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018లో నోటిఫికేషన్ ప్రకారం ఎంపికైన జూనియర్ పంచాయితీ కార్యదర్శుల ఔట్‌సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులు ఉన్నతమని జూనియర్ పంచాయితీ కార్యదర్శులతో పాటు క్రమబద్దీకరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించి ఉద్యోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శుల జెఏసి నాయకులు బండారు చంటి, నాగమణి, ఉమా, జి.నరేందర్‌రెడ్డి, గీత, నరసింహా, నరేష్, నాగేంద్రబాబు, మోతీలాల్, వినయ్‌కుమార్, సైదానాయక్, జైసన్ రాజా, లక్ష్మణ్, బాలాజీ, నియోజక వర్గంలోని ఏడు మండలాల జూనియర్ పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భిణీ స్త్రీలు పేర్లు నమోదు చేసుకోవాలి

అడవిదేవులపల్లి మే 4 ప్రభాతవార్త



అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భిణీ స్త్రీలు పేర్లు నమోదు చేసుకోవాలని లేనిపక్షంలో కుటుంబ సభ్యులపై చర్యలు తప్పవని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగమణి హెచ్చరించారు. గురువారం మండలపరిధిలోని జిలకరకుంటతండా గ్రామంలో కుర్ర జ్యోతి భర్త బాలుకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. మరల మూడవ గర్భంకావడంతో అంగన్‌వాడీ కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నామణి, గ్రామసర్పంచ్ కుర్ర పకీరా ఆ కుటుంబ సభ్యుల వద్దకు వెళ్లి భార్య భర్తలకు కౌన్సిలింగ్ ఇచ్చి అంగన్‌వాడీ కేంద్రంలో, హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో పేర్లు నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ బి.సరిత,ఆర్.నగ్మా, ఆశావర్కర్ కె.పద్మ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- బిఆర్‌టియు నియోజకవర్గ అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్

నేరేడుచర్లటౌన్ మే 4 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తున్నారని బిఆర్‌టియు నియోజకవర్గ అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్ అన్నారు. గురువారం మున్సిపాల్టీ కార్మికులకు వేతనాలు పెంచిన సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద మున్సిపల్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్, జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిల చిత్ర పటాలకు పాలాభిషేకం చేసిన సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్నివర్గాల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. కార్మికుల కోసం గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయని సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మున్సిపల్ కార్మికసంఘం అధ్యక్షుడు జానీ, ఉపాధ్యక్షులు వెంకన్న, కోశాధికారి శ్రీకాంత్, సైదులు, శ్రీను, మట్టయ్య, గురవమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



# పకడ్బందీగా నూతన ఓటర్లను నమోదు చేయాలి

- ఆర్డీవో వెంకారెడ్డి

నేరేడుచర్లటౌన్ మే 4 ప్రభాతవార్త



నూతన ఓటర్ల నమోదు పకడ్బందీగా చేయాలని హుజూర్‌నగర్ ఆర్డీవో వెంకారెడ్డి సూచించారు. ఆయన గురువారం నేరేడుచర్ల తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతూ నూతన ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితా సవరణపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేయించుకునేలాచైతన్యం తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వి.సరిత, ఆర్ఐ ప్రవీణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాయినాధుని పల్లకీ సేవా ఉత్సవం

మేళ్ళచెరువు మే 4 ప్రభాతవార్త

స్థానిక శ్రీషిర్డీసాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీ సేవ ఉత్సవం, హారతులు, పంచామృతాభిషేకాలు, భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సురేంద్రశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై వివక్ష తగదు

నల్లగొండ టౌన్, మే 4 ప్రభాతవార్త

ప్రజా సమస్యలను వెలికితీసి వాటిని కళ్లకు కట్టినట్లు చూపిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులపై వివక్ష తగదని, వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్యలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టియుడబ్ల్యుజె రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట రిలే నిరహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు ఐద్వా ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతును తెలియజేసి మాట్లాడారు. నిత్యం సమాజసేవకు అంకితమైన జర్నలిస్టులు కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలతో సరైన తిండి కూడా తినలేక అనారోగ్యం పాలవుతున్నారన్నారకు. పిల్లల స్కూల్ ఫీజులు కూడా కట్టలేని దుస్థితిలో ఉన్నారని ఆవేదన చెందారు. రాష్ట్రంలో నేటి వరకు ఏ జిల్లాలో, ఏ మండలంలో ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇచ్చిన దాఖలాలు లేవని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రతి జర్నలిస్టుకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఆరోగ్య భద్రతను కల్పించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఐద్వా తరపు నుండి ఎల్లవేళలా మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు జాజుల కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షుడు ఎస్‌కె ఆయూబ్, గౌరవ అధ్యక్షుడు పుప్పాల మట్టయ్య, వెంకన్న, మనోజ్, గాదె రమేష్, సంజీవ, వరుణ, మంద సైదులు, ఖాజా, అమీరుద్దీన్, నరేందర్‌రెడ్డి, గుండా మల్లేష్, రమేష్, నాగరాజు, శ్రీను, శ్యామ్, యాదగిరి, వీరబోయిన పంచలింగం, పుష్పలత, రాంప్రసాద్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ ఎస్ఐగా వెంకన్న

చౌటుప్పల్, మే 4 ప్రభాతవార్త

చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న డి.అనిల్‌ను గురువారం బదిలీ చేస్తూ రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్.చౌహాన్ బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు. అనిల్‌ను సిసిఎస్ భువనగిరికి బదిలీ చేసి అతడి స్థానంలో బొమ్మలరామారం మండలంలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఎన్.వెంకన్నను బదిలీ చేశారు.

# శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ వార్షికోత్సవాలు

హాలియా, మే 4, ప్రభాతవార్త:



హాలియాలోని స్వయం భూ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ దశమ వార్షికోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ వార్షికోత్సవాలు ఈ నెల 6వ తేది వరకు నిర్వహించనున్నట్లు పండితులు గోవర్ధన్ శ్రీరామచార్యులు అన్నారు. ఈ నెల 5న శ్రీదేవిసమేత శ్రీవెంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం, 6న మహా పూర్ణాహుతి, నవకళశాభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం పాంచరాత్ర అగమ పండితులు గోవర్ధన శ్రీరామచార్యులు పర్యవేక్షణలో నిర్వహించగా, కత్తి వెంకటేశ్వరరెడ్డి, న్యాయవాది వాణి, చంద్రకళ, గురువారెడ్డి తదితరులు ఉన్నారు.

# ఇంటింటికి సిపిఐ

## ...ప్రజలనుంచి అపూర్వ స్పందన

*దేవరకొండ,4మే,ప్రభాతవార్త:*

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన హామీల అమలుకై , నల్లగొండ జిల్లా సమగ్రాభివృద్ధికోసం పెండింగ్ ప్రాజెక్టుల సాధనకోసం నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించిన ఇంటింటికి సిపిఐ ప్రచార కార్యక్రమంలో గ్రామగ్రామాన ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. గురువారం దేవరకొండ పర్వతరెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి , గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, రైతు సంఘంజిల్లా అధ్యక్షులు ఎండి మైనొద్దిన్, ఏఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, సిపిఐ పట్టణ కార్యదర్శి జూలూరు వెంకట్రాములు ,గంగిడి రాంరెడ్డి,ఆలమోని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. పల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎన్నికలముందు పాలకులు



ప్రజలకు ఇచ్చిన హామిలు అమలు చేయలేదని పేర్కొన్నారు. బిజెపి అధికారంలోకి వసేనత ప్రతి పేద కుటుంబంలో 15లక్షలు అకౌంట్‌లో వేస్తానని హామి ఇచ్చి అమలు చేయలేదని ,వంట గ్యాస్ ,ఇంధన ధరలు పెంచారని ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారన్నారు. సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాలు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నేటికి ప్రారంభించలేదని ఆరోపించారు.గ్రామీణ ప్రాంతాలలో లింకురోడ్లు లేవని,డబుల్ బెడ్రూం, కొత్త రేషన్ కార్డులు తదితర సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రజలకోసం పోరాటాలు చేసేది కమ్యూనిస్టు పార్టీ అని, గ్రామాలలో ప్రజల సమస్యలు పట్టించుకునేవారే కరువయ్యారని ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారని , వారికి కమ్యూనిస్టు అండగా ఉంటుందని తెలిపారు.

## అఖిల భారత రైతు కూలీ సంఘం ధర్నా

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*



పెద్దపల్లి కలెక్టరేట్ కార్యాలయం ముందు అఖిల భారత రైతు కూలీ సంఘం (ఎఐకెఎంఎస్) గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం రైతాంగ సమస్యలపై పెద్దపల్లి అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర నాయకులు వెల్తురు సదానందం, జిల్లా ఉపాధ్యక్షులు మేరుగు చంద్రయ్య, జిల్లా నాయకులు వేల్పుల సాంబయ్యలు మాట్లాడారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల రైతాంగం తీరని నష్టాలకు గురైందని, ప్రభుత్వం తడిసిన వరి ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలని, ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ఐకెపి కేంద్రాల్లో వరి ధాన్యం నీటి పాలయ్యిందని అన్నారు. రైతులను మోసం చేస్తున్న మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లూరి మల్లేష్, బండి రాంచందర్, నాయకులు కాదాసి లింగమూర్తి, తిర్రి బాలక్రిష్ణ, పి.సంతోష్, నవీన్ గౌడ్, రిషి గౌడ్ తదితరులున్నారు.

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత

*చింతపల్లి,4మే,ప్రభాతవార్త:*



దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం చింతపల్లి సాయినాథుడిని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల బిజెపి నాయకులు రాజగోపాల్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటి శాలువాతో సన్మానించి , సాయి చిత్రపటాన్ని బహుకరించారు. సాయి కృపా కటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. వారి వెంట బిజెపి నాయకులు జర్పుల కళ్యాణ్ నాయక్, లాలు నాయక్, దావా శ్రీను, అనిత శ్రీశైలం,బొడునడ శ్రీను, శివర్ల రమేష్, బిజెపి కార్యకర్తలు, నాయకులు , ఆలయ కమిటి సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భరోసా విజయవంతం చేయాలి

*చింతపల్లి,4మే,ప్రభాతవార్త:*



చింతపల్లి మండల కేంద్రంలోబహుజన సమాజ్ పార్టీ తెలంగాణ భరోసా గోడపత్రికను గురువారం నరసర్లపల్లి, గౌరారం, నెల్లవల్లపల్లి, హరి జనాపురం, వెంకటపేట గ్రామాలలో దేవరకొండ నియోజకవర్గ బిఎస్పీ అధ్య క్షుడు రమావత్ రమేష్ నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 7న సరూర్ నగర్‌లో జరుగుతున్న బహిరంగ సభ తెలంగాణ లోని సబండ వర్గాల ప్రజలకు , విద్యార్థులు, నిరుద్యోగులు ప్రజలకు భరోసా ఇవ్వడానికి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బిఎస్పీ పార్టీజెండా తెలంగాణ రాష్ట్రంలో ఎగురవేయాలని దృడ సంకల్పంతో జరుగుతున్న సభను విజయవంతం చేయాలని కార్య కర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల అధ్యక్షుడు ముది గొండ మొగులయ్య, తరుణ్,శ్రీకాంత్, గిరి,యాదగిరి, కోటేష్ ,శ్రీకాంత్, లక్ష్మణ్, పవన్, అంబేద్కర్, విజయ్ ,అంజి, దమెర రాజు, శ్రీహరి, శ్రీను, వెంకట్, రాములు,ధనుష్; వినోద్, మల్లయ్య, ప్రభు, వినోద్, బన్ని, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## విభాగాధిపతిని మర్యాదపూర్వకంగా కలిసిన పిహెచ్‌డి స్కాలర్

*ముత్తారం, ప్రభాతవార్త.*

ఉస్మానియా విశ్వ విద్యాలయంలో నూతనంగా భౌతిక శాస్రత విభాగాధిపతిగా నియమితులై బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఎం.శ్రీనివాస్‌ను ఉస్మానియా యూనివర్శిటి ఫిజిక్స్ పిహెచ్‌డి స్కాలర్, కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బేధ సంపత్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలబొకే అందజేసి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా బిల్యానాయక్ జన్మదిన వేడుకలు

*దేవరకొండ,4మే,ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ పిసిసి మెంబర్ కేతావత్ బిల్యానాయక్ జన్మదిన వేడుకలు దేవర కొండ పట్టణంలోని ఆయన నివాసంలో అభిమానులు కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిల్యానాయక్ మిత్ర మండలి స భ్యులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలోలన బిల్యానాయక్ గెలుపే ధ్యేయం గా పనిచేస్తామని ,రేవంత్‌రెడ్డి నాయకత్వంలో దేవరకొండలో బిల్యానాయక్ సారథ్యంలో విజయకేతనం ఎగురవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కేతావత్ హరిలాల్‌నాయక్, మోతిలాల్‌నాయక్, బాస్కర్ నాయక్,నేనావత్ నాగార్జున నాయక్, రమేష్ నాయక్,లాలు నాయక్, లక్యానాయక్; బాస్కర్ నాయక్; వినోద్ నాయక్, సీతారాం నాయక్, జగన్ నాయక్, ఆకాష్ నాయక్, లచ్చిరాం నాయక్, శ్రీనివాస్, వెంకటేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు నిత్యావసర వస్తువుల పంపిణీ

*హాలియా, మే 4, ప్రభాతవార్తః*



ఎంపీపీ సుమతి పురుషోత్తంయాదవ్ పెళ్లి రోజు సందర్భంగా గురువారం హాలియా పట్టణంలోని పేరూరు రోడ్డు ఎస్సీ కాలనీలో దివ్యాంగులు, వృద్దులైన నిరుపేదలకు ఒక నెలకు సరిపడా నిత్యావసర వస్తువులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ నిత్యావసర వస్తువులను మాదిగ ఉద్యోగుల సమాఖ్య నాయకులు మందా సైదులురావు గౌతమ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దివ్యాంగులకు, నిరుపేదలకు ఉచితంగా సహాయం చేయడం ఎంతో సంతోషంగాఉందని అయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పేర్ల రాములు, బుర్రి మొగులయ్య, గన్నెపాక మైసయ్య, మద్ది మడుగు కోటయ్య, గోపాల లచ్చమ్మ, వెంకయ్య, సైదమ్మ తదితరులు ఉన్నారు.

## లండన్ గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో కోరుట్ల ఎమ్మెల్యే

*మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :*

లండన్‌లో జరిగిన కోరుట్ల ఎమ్మెల్యే మనువడి గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్‌రావు-సరోజన దంప తులు గురువారం పాల్గొన్నారు. కాగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మనుమడు రిత్విక్‌రావు లండన్‌లోఇ యూనివర్సిటిలో గ్రాడ్యు యేషన్ పట్టాను అందుకున్న సంద ర్భంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో పాల్గొని మనుమడిని ఆశీర్వాదించారు.

## ఢిల్లీ వెళ్లిన సుడా చైర్మన్ జివిఆర్

*మానకొండూర్, ప్రభాతవార్త :*



ఢిల్లీలో బిఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం ఆహ్వానం మేరకు కరీంనగర్ సుడా చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు ఢిల్లీ వెళ్లారు. బుధవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో జివిఆర్ పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర మంత్రి కేటీఆర్ ను సుడా చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## జూన్ 2 లోగా మన ఊరు మన బడి పనులు పూర్తి కావాలి

**-కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోనేలా అవగాహన కల్పించండి**

**-అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్**

*కరీంనగర్ ప్రభాతవార్త:*



జూన్ 2లోగా మన ఊరు మన బడి పథకం ద్వారా పాఠశాలల్లో చేపట్టిన పనులు పూర్తి కావాలని అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ అధికారులను ఆదేశించారు. గురువారం కరీంనగర్ పరిధిలోని సదాశివ పల్లి, అలుగునూర్, రాంనగర్, దుర్గమ్మ గడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మన ఊరు మన బడి కింద చేపట్టిన పనులను పరిశీలించారు. పనులను జూన్ 2లోగా పనులను పూర్తి చేసి ప్రారంబానికి సిద్ధం చేయాలన్నారు. కార్ఖానా గడ్డలో కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించి అర్హులైన ప్రతి ఒక్కరు కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోనేలా అవగాహన కల్పించాలని అన్నారు. సఖి సెంటర్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఆనంద్‌కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్‌రావు, తహసిల్దార్ సుధాకర్, మున్సిపల్, పంచాయతీరాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికులకు భీమా నిర్ణయం పట్ల హర్షం

చిట్యాల రూరల్, మే 4 ప్రభాతవార్త



రైతు భీమా తరహాలోనే కల్లుగీత కారి ్మకుల కోసం రూ. 5 లక్షలతో గీత కార్మికుల భీమాను అమలు చేయాలని సీఎం కెసిఆర్ తీసుకున్న నిర్ణయం పట్ల బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు మధుసూదన్‌గౌడ్ గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కల్లు గీస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందిన గీత కార్మికుల కుటుంబానికి రూ. 5 లక్షల బీమా సాయం నేగా వారి ఖాతాల్లోనే వారం రోజుల్లో జమ అయ్యేలా జీవో తేవడం అభినందనీయమన్నారు. భీమా సాయాన్ని రూ. 2 లక్షల నుండి రూ. 5 లక్షలకు పెంచినందుకు ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రులు కెటిఆర్, శ్రీనివాస్‌గౌడ్, హరీష్‌రావు, జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలకు మధుసూదన్ కృతజ్ఞతలు తెలిపారు.

## యువ సంఘర్షణ ఫౌండేషన్ మండల కోఆర్డినేటర్‌గా వెంకటేశ్వర్లు

చిట్యాల రూరల్, మే 4 ప్రభాతవార్త



యువ సంఘర్షణ ఫౌండేషన్ చిట్యాల మండల కోఆర్డినేటర్‌గా చిట్యాల పట్టణానికి చెందిన తుంగతుర్తి వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ మేరకు ఆ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనుమోజు రామాచారి ఆయనకు గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజసేవలో తన వంతు సేవలు అందించడానికి కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో భాద్యతలు అప్పగించిన వ్యవస్థాపక అధ్యక్షుడు రామాచారికి, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.


## వంటా వార్పుతో నిరసన తెలిపిన కార్యదర్శులు

చిట్యాల, మే 4 ప్రభాతవార్త

జూనియర్ పంచాయితీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని చేపట్టిన సమ్మె గురువారం 7వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో వంటా వార్పు ద్వారా జూనియర్ పంచాయితీ కార్యదర్శులు తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయితీ కార్యదర్శులు మాట్లాడుతూ 2019, ఏప్రిల్ 12వ తేదీన నియామకం పొంది నెలకు రూ. 15 వేల వేతనంతో మూడు స ంవత్సరాల ప్రొబేషన్ పీరియడ్ ఒప్పందంతో ఉద్యోగంలో చేరామని, జీవో నెంబర్ 26 విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్ల ప్రొబేషన్ కాలాన్ని నాలుగు సంవత్సరాలకు పెంచిందన్నారు. గత నెల 11వ తేదీ నాటికి తమ నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ కూడా ముగిసినప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీవో, ఏపీఎ, కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, అన్ని గ్రామాల జూనియర్ పంచాయితీ కార్యదర్శులు ఉన్నారు.

## చిట్యాల లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా భిక్షంరెడ్డి

చిట్యాల, మే 4 ప్రభాతవార్త



చిట్యాల పట్టణ లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా జగిని భిక్షంరెడ్డి ఎన్నికయ్యారు. గురువారం జరిగిన సమావేశంలో భిక్షంరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తన ఎన్నికకు సహకరించిన లారీ అసోసియేషన్ యజమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటూ లారీ యజమానుల సమస్యల పరిష్కారానికి, వారి అభ్యున్నతికి పాటుపడతానని తెలిపారు. ఈ సందర్భంగా భిక్షంరెడ్డిని పూలమాలతో శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

# పెండింగ్ ప్రాజెక్టుల సత్వరం పూర్తి చేయాలి

### : టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి

చౌటుప్పల్, మే 4 ప్రభాతవార్త





ఎలాంటి సాగునీటి వనరులు లేని మునుగోడు నియోజవకర్గంకు మునుగోడు ఉప ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసి రైతులు, ప్రజలకు ఆదుకోవాలని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, బక్కని నర్సింహులు అన్నారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో బాగంగా మునుగోడు పార్లమెంట్ మినీ మహానాడును చౌటుప్పల్‌లోని కళాశ్రీ ఫంక్షన్ హాల్‌లో గురువారం టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజవకర్గ ఇంచార్జీ జక్కలి అయిలయ్య యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా మహానాడులో జెండా ఆవిష్కరణ చేసి ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి టిడిపి ప్రభుత్వ హాయాంలో జరిగిన అభివృద్ధే తప్పా నేడు తెలంగాణ ప్రభుత్వం చేసిందేమిలేదన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో, ఈ ప్రాంతంలోని ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై సమీక్షించి భవిష్యత్తు కార్యాచరణపై ఏకగ్రీవంగా తీర్మాణాలు చేశారు. ఎన్టీఆర్‌కు భారత రత్న ఇవ్వాలన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను ప్రజలకు వివరించాలని మహానాడులో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాల్లో టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు కుందారపు కృష్ణమాచారి, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి, బంటు వెంకటేశ్వర్లు, అంజయ్య, రామినేని హరీష్, టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రెడ్డి షకీలారెడ్డి, చింతకింది చక్రపాణి, ఆకార రమేస్, మాజీ మార్కెట్ చైర్మన్ బడుగు లక్ష్మయ్య, తల్లూరు జీవన్, పోగాకు జయరాం, కందికట్ల అశోక్‌కుమార్, చంద్రహాస్, పోలెపల్లి అశోక్, బియ్యాని సురేష్, టిడిపి మండల అధ్యక్షులు ఎండి.హన్నుబాయి, మక్కన అప్పారావు, ఎర్రజల్ల లింగయ్య, మూగుదాల పార్వతమ్మ, ఏర్పుల సుదర్శన్, దోమల వెంటకయ్య, నెట్టు శ్రీకాంత్, రావెల ఆందోని, గుమ్మడి గోవర్ధన్‌రెడ్డి, నల్ల పర్వతాలు, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, సిలివేరు నర్సింహా, ఎండి.వహీద్, సుంకరి జంగయ్య, వర్కాల వెంకటేశం, తడక కోటేష్, బొంగు బాదుషా, మారగోని అశోక్, చెరుకు అశోక్ తదితరులున్నారు.

# రైతులు అధైర్యపడవద్దు.. అండగా ఉంటాం

### : సివిల్ సప్లై కార్పోరేషన్ చైర్మన్ రవీందర్‌సింగ్

బీబీనగర్, మే 4 ప్రభాతవార్త



జుప్రకృతి వైపరిత్యాల కారణంగా వడగళ్ల వర్షం పడి రైతులకు తీవ్ర పంటనష్టం జరుగడం చాలా బాదాకరమని సివిల్ సప్లై కార్పోరేసన్ చైర్మన్ రవీందర్ సింగ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని గూడూరు, జైనపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రాలను ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు విక్రయించుకునేందుకు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యంను పరిశీలించారు. కాసేపు రైతులు, హామాలీలతో ఆప్యాయంగా ముచ్చటించి వారి బాగోగులను తెలుసుకున్నారు. కేంద్రాల వద్ద రైతులకు కల్పించిన సౌకర్యాలు, కొనుగోళ్ల విషయాలపై రైతులు, సివిల్ సప్లై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కేసిఆర్ రైతుల పక్షపాతి అని, ఆయన సూచన మేరకు తడిసిన ప్రతి ధాన్యం గింజను సైతం కొనుగోలు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. దేశంలో రైతుల సంక్షేమం కోసం, వారి బాగు కోసం కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం కేసిఆర్ ప్రభుత ్వమన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులు ఎవ్వరు కూడా ఆందోళన చెందాల్సి న అవసరం లేదన్నారు. ఆఖరి గింజ వరకు కొనుగోలు చేస్తామన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, కేంద్రాలకు వచ్చిన ధాన్యంను యుద్ద ప్రాతిపధికన కాంటాలు చేస్తూ వెంటనే ధాన్యంను మిల్లులకు తరలించాలని సివిల్ సప్లై అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా మేనేజర్ గోపీకృష్ణ, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

## వైభవంగా బాలనరసింహుని ఊరేగింపు

చిట్యాల, మే 4 ప్రభాతవార్త

చిట్యాల శివారులో గల శ్రీ బాలనరసింహ స్వామి దేవాలయ వార్షికోత్సవంలో భాగంగా గురువారం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను పట్టణ పురవీధులలో వైభవంగా ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. స్థానిక శివాలయం నుండి శ్రీ బాలనర్సింహ స్వామి గుడి వరకు కోలాట బృందాలచే ఉత్సవ విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. దేవాలయ చైర్మన్ బొర్రారెడ్డి, కౌన్సిలర్ పందిరి గీత రమేష్, పెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, బిఆర్ఎస్ నాయకులు జిట్ట బొందయ్య, రుద్రవరపు యాదయ్య, షీకూర్, షీలా సత్యనారాయణ, జిట్టా శేఖర్, గంటా శ్రీనివాసరెడ్డి, రంగా, వెంకన్న, బుద్ద విమల, జయ్యారపు శివప్రసాద్, భక్తులు ఊరేగింపులో పాల్గొన్నారు.



## జూనియర్, ఔట్ సోర్సింగ్ కార్యదర్శులను వెంటనే పర్మినెంట్ చేయాలి

బీబీనగర్, మే 4 ప్రభాతవార్త



జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యూరల్ చేయాలని డిమాండ్ చేస్తూ జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు గురువారం నాటికి 7వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గత నాలుగేల్లుగా గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల్లో భాగస్వాములమై తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించామని, తమకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కాగా కార్యదర్శుల జెఎసి శిబిరానికి ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు బాలచందర్, వివిధ గ్రామాల ఎంపిటిసిలు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

# దళిత బంధుపై ఎమ్మెల్యేను విమర్శిస్తే ఖబర్దార్

*తుంగతుర్తి 04 ప్రభాతవార్త*

రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దళితుల ఆర్థిక అభివృద్ధి కోసం దళిత బంధు పథకాన్ని ప్రవేశపెడితే అది జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు అర్ధ రహిత విమర్శలకు దిగడం సిగ్గుచేటని దళిత బంధు పథకం లబ్దిదారులు చెరుకు పరమేష్, తడకమల్ల రవికుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరలన సమావేశంలో మాట్లాడుతూ దళిత బంధు పథకంపై స్థానిక శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్‌ను విమర్శిస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. స్వాతంత్ర్యం వచ్చి 60 సంవత్సరాలైన దళితులు ఆర్థిక అభివృద్ధి కోసం ఎవరు చేయని సహసాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దళితుల కోసం దళిత బంధు పథకం కింద పది లక్షలు కేటాయించడం పట్ల దళితులు సంతోషంగా ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వాలు చేయలేని విధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ దళితులను అభివృద్ధి చేస్తున్న తరుణంలో కావాలని ప్రతిపక్ష నాయకులు ఎమ్మెల్యేను అబాసుపాలు చేయడానికి కుట్రలు పన్నుతున్నారని అన్నారు. తిరుమలగిరి పైలెట్ ప్రాజెక్టుపై అవినీతికి పాల్పడ్డారని విమర్శించడం సిగ్గు చేటని అన్నారు. తుంగతుర్తిలో మొట్టమొదటిసారిగా 26 కుటుంబాలు దళిత బంధు లబ్దిదారులుగా రాగా 10 లక్షల రూపాయలతో వివిధ రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. మూడోసారి ముచ్చటగా గాదరి



కిషోర్‌కుమార్‌ను దళితులంతా కలిసి అధిక మెజార్టీతో గెలుపొందేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లేపాక వెంకన్న, బొంకూరి శ్యాంసుందర్, బొంకూరి భిక్షం, జలందర్, వెంకన్న, రమేష్, విమల, శ్రీకాంత్ తదితర లబ్దిదారులు పాల్గొన్నారు.

# రైతుల పట్ల ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించాలి

*నకిరేకల్, మే 04 ప్రభాతవార్త:*

నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ నుండి కొంత మంది రైతులు మాకు ఫోన్ చేయగా వెళ్లి మార్కెట్‌ను సందర్శించినాము. అక్కడ రైతులు దాదాపుగా 15,20రోజులు క్రితం తెచ్చిన ధాన్యాన్ని ఇంత వరకు కాంటాలు పెట్టలేదు. వర్షాల నుండి పంటను కాపాడుకోవటానికి తగిన పట్టాలు ఇవ్వలేదు. అనుకోకుండా నిమిషాల్లో వ్యవదిలో గాలివాన వచ్చిన ధాన్యాన్ని అతులాకుతలం చేసినాయి.ఈ వానకు ఒక రైతుకు 90 పుట్లు తెస్తే దాదాపు రెండు పుట్లు తడిసి కొన్ని వరదలో కొట్టుకుపోయి కొన్ని నష్టమైనాయి. రైతుల పట్ల ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించి రైతు మార్కెట్‌లో పోసిన ప్రతి గింజను తడిసిన రంగుమారిన ప్రభుత్వ బాధ్యతగానే పరిగణించాలి. రైతు ఏడిసిన రాష్ట్రం ఎద్దు ఎడిసిన వ్యవసాయం రానించటం కష్టం అందుకే రైతును ఆదోకోవాలని తెలుగుదేశం పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి యాతాకుల అంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు వెంకట్‌రెడ్డి, సైదులు, తెలుగు దేశం పార్టీ నకిరేకల్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి



దొమ్మాటి సైదులు, కేతేపల్లి మండల ప్రధానకార్యదర్శి దోనాల వెంకట్‌రెడ్డి, సీనియర్‌నాయకులు బాది భిక్షం గౌడ్, ఎర్ర అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయితీ కార్యదర్శులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలి

*నకిరేకల్, మే 04 ప్రభాతవార్త:*

బిజెపి నకిరేకల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నకిరేకల్ పట్టణ అధ్యక్షులు పల్స శ్రీనుగౌడ్ డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు నర్సరీలు,డంపింగ్ యార్డులు, వైకుంఠదామాలు, స్వచ్ఛభారత్ లాంటి పనులను దగ్గర నుండి చేపిస్తున్న పంచాయితీ సెక్రటరీలని రెగ్యులరైజ్ చేయాలని నకిరేకల్ పట్టణ భారతీయ జనాతా పార్టీ తరపున డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పాలడుగు నగేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి మైల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు, నారగోని వెంకన్న, ఎస్సీ సెల్ మోర్చా పట్టణ అధ్యక్షులు చినేని జానీ, కేంద్ర ప్రభుత్వ అసెంబ్లీ కన్వీనర్, నడికుడి నవీన్, బూత్ అధ్యక్షులు చిట్టిప్రోలు, శివలింగం, ప్రకాశ్, గోపాల్, చందు, లింగయ్య తదితర మిత్రులు పాల్గొన్నారు.

# 20 ఏళ్ళ కల నెరవేరిన వేళ

## ఎంపి కోమటిరెడ్డి చిత్రపటానికి పాలాబిషేకం

*నార్కట్‌పల్లి, మే 4 ప్రభాతవార్త*



నకిరేకల్ నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు నీటిని అందించేందుకు ఎంతో ముందు చూపుతో 20 ఏళ్ళ క్రితమే అప్పటి మంత్రి నేటి పార్లమెంటు సభ్యులు ఏఐసిసి నాయకులు,కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తలపెట్టిన బ్రాహ్మణ వెల్లెంల ఉదయసముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు వారి హయాంలోనే చాలా వరకు పూర్తి కాగా మిగిలిన పనులు పూర్తయి నేడు ప్రాజెక్టు ట్రయల్ రన్ చేయడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య



హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.గురువారం ప్రాజెక్టు ట్రయల్ రన్ సందర్భంగా కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కోమటిరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.స్థానిక రైతులు మరియు మండల ప్రజల తరపున ఆయనకు మృదయపూర్వక ధన్యవాదాలు తెలిపి సంబరాలు చేసుకున్నారు.తానకు మంత్రిపదవి వచ్చిన తరువాత సీనియర్ నాయకులను కూడా లెక్క చేయకుండా కేవలం రైతుల సంక్షేమమే ముఖ్యమని నమ్మి అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ఆర్ తో కొట్లాడి మరీ ప్రాజెక్టును ప్రరంభించిన అపర భగీరధుడు కోమిరెడ్డి అని ఆయన కొనియాడారు.ఆయన త్యాగం ఎన్నటికీ మరువలేనిదని ఆయన అన్నారు.పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ దైద రవీందర్ , చిట్యాల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మ నర్సింహ్మా, నాయకులు ప్రజాప్రతినిధులు ఐతరాజా యాదయ్య,వడ్డె భూపాల్ రెడ్డి,కొమ్మనబోయిన మల్లేష్, దామెర ఉదయ్, జెర్రిపోతుల భరత్, కొంపెల్లి సైదులు,శ్రీపతి గణేష్, పులిజాల చింటు, బొడిగె స్వామి, చిరుమర్తి ఉపేందర్, జిల్ల చిన్న, మేడి నవీన్, సూర ఆంజనేయులు, రెడ్డిపల్లి వెంకన్న,పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరం ప్రారంభం

*తిరుమలగిరి 04 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలోని సిద్ది సముద్రం తండాలోని గ్రామపంచాయతీలో రెండో విడత కంటి వెలుగు శివిరాన్ని ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, జడ్పిటిసి దూపటి అంజలి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అంధత్వ నివారణ కోసం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు, కంటి అద్దాలు అందజేయడం జరుగుతందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జమ్మిలాల్, సిహెచ్ఓ బిచ్చునాయక్, క్యాంపు డాక్టర్ సమతరాణి, సూపర్‌వైజర్ రామచంద్రు, లలిత, సరిత, రజిత, ఏల్లేష్, ఆశా కార్యకర్తలు, అంగనివాడీ టీచర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కాంటాలను వేగవంతం చేయాలి

*తుంగతుర్తి 04 ప్రభాతవార్త*



ధాన్యం కాంటాలను వేగవంతం చేసి లారీలలో ధాన్యాన్ని తరలించాలని స్పెషల్ ఆఫీసర్ డిపిఓ యాదయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని అన్నారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం కొనుగోలు కేంద్రానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. నిర్వాహకులు లోపాలను సరిదిద్దుకోని రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. ధాన్యాన్ని తూర్పల పట్టి 17 శాతం ఉన్న ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో లారీలు గన్ని బ్యాగుల సమస్యలు ఉంటే అధికారులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భీమ్‌సింగ్‌నాయక్, స్థానిక సర్పంచ్ అనూక్, ఏపిఎం నర్సయ్య, సిసిలు, సిఎఫ్ కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

*చండూరు,4మే,ప్రభాతవార్త:*



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ కొరిమి ఆలివేలు ఓంకారం అన్నారు. గురువారం మండల పరిధిలోని ఉడతలపల్లి గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్నవారు ఈ శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కంటి అద్దాలు, మందులు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కావలి మంగమ్మ ప్రసాద్, ఉపసర్పంచ్ గంట తులసయ్య, వైద్యాధికారి రాజు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## దేశ్‌కి బచావో కాంగ్రెస్‌కు హటావో

చింతపల్లి4మే,ప్రభాతవార్త:

కర్ణాటక రాన రష్ట ఎలక్షన్‌ల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తున్నటువంటి బజరంగ్‌ధళ్ సంస్థను నిషేదిత ఉగ్రవాద సంస్థ పిఎఫ్ఐతో పోల్చడం సరికాదని , బజరంగ్ దళ్ నాయకులు అన్నారు. గురువారం చింతపల్లి మండల బజరంగ్ ధళ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దగ్ధం చేసి, దేశ్‌కి బచావో కాంగ్రెస్‌కు హటావో అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బజరంగ్‌దళ్‌ని బ్యాన్ చేస్తామని అనడం దురదృష్టకరమని , కాంగ్రెస్ పార్టీని దేశంలో ఉన్న ప్రజలు ఎప్పుడో బ్యాన్ చేశారని కాంగ్రెస్ నాయకులు గుర్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి బజరంగ్‌దళ్ మండల కన్వీనర్ సోమరాజు ప్రదీప్ కుమార్, గజ్జ అభినవ్,కడారి సత్యనారాయణ, కంచుకోట వినోద్‌కుమార్, కొప్పుల



శివ,సిద్దగోని సత్యనారాయణ, తాళ్లపల్లి చంద్రశేఖర్, శ్రీకాంత్ ,ప్రవీణ్, అనుబంధ సంస్థ నాయకులు శివర్ల రమేష్ యాదవ్, జర్పుల కళ్యాణ్ నాయక్, కురంపల్లి ఎంపిటిసి అనిత శ్రీశైలం, బొడునడ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఏడవరోజు కోనసాగుతున్న పంచాయితి కార్యదర్శుల నిరవధిక సమ్మె

త్రిపురారం,4మే,ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి సారూ మా మొర ఆలకించండి అంటూ పంచాయితి కార్యదర్శులు వేడుకొంటున్నారు. పల్లెలే దేశానికి పట్టుగొమ్మలని వాటి అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమన్న మహాత్ముడి స్ఫూర్తితో ముఖ్యమంత్రి గ్రామాల సత్వర, సమగ్రాభివృద్ధికి ప్రవేశపెట్టిన పలు పథకాల అమలులో కీలకభూమిక పోషిస్తున్న తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలంటూ జూనియర్ పొరుగు సేవల పంచాయితి కార్యద్ములు వేడుకుంటున్నారు. తమ సర్వీసును క్రమబద్ధీకరించడంతోపాటు,న్యాయమైన హక్కుల కొరకు గత 7రోజులుగా వారు చేస్తున్న శాంతియుత నిరవధిక సమ్మెలో భాగంగా తమ విధులు బాధ్యతలు డిమాండ్‌లతో కూడిన నినాదాలతో పొందుపరిచిన రంగవల్లులతో వినూత్న నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జెఏసి నాయకులు అజ్మత్, సతీష్‌రెడ్డిలతో పాటు జి.అవినాష్, మదన్‌మోహన్, మాతంగి ప్రసాద్, అనూష, అరుణ, జ్యోతి, వసుంధర,



రాధిక, భిక్షపతి, శ్రీనివాస్, రామయ్య, అశోక్, హరిత, భిక్షం నాయక్, తదితరులు ఉన్నారు.

## బతుకమ్మలతో జూనియర్ పంచాయతీ క్యాదర్శుల నిరసన

అర్వపల్లి 04 ప్రభాతవార్త



జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేయాలని కోరుతూ శాంతియుత నిరవధిక సమ్మెలో భాగంగా తుంగతుర్తి నియోజకవర్గస్థాయి జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు గురువారం అర్వపల్లిలో బతుకమ్మలాడి మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఉపాధ్యక్షుడు నవీన్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ నాగరాజు, ఆయా మండలాల అధ్యక్షులు అరుణ్, గంగరాజు, మహేష్, జగదీష్, రాజు, మహిళ కార్యదర్శులు సరళ, జ్యోతి, భవాని, కావ్య, మహలక్ష్మి, మంగమ్మ, ఉమా, తేజశ్రీ, పుష్ప, రమేష్, తరుణ్, శోభన్, నెహ్రూ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

అర్వపల్లి 04 ప్రభాతవార్త



విద్యుత్ షాక్‌తో ఆవు మృతి చెందిన సంఘటన జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కాసర్లపహాడ్ ఆవాసం తూర్పు తండాలో గురువారం చోటు చేసుకుంది. తూర్పు తండాకు చెందిన కేతావత్ రవికి చెందిన ఆవు కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మేత మేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. ఆవు విలువ సుమారు రూ.60,000 ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం స్పందించి పరిహారం ఇవ్వాలని కోరారు.

# కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

### జడ్‌పిటిసి ఇరుగు మంగమ్మ, సర్పంచ్ మజ్జిగపు పద్మ

వేములపల్లి, మే 4 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ కేంద్రంలో ఉచిత వైద్యపరీక్షలు చేయించుకొని అంధత్వరహిత తెలంగాణ రా ష్ట్ర ఏర్పాటుకు సహకరించాలని వేములప్లి జడ్‌పిటిసి ఇరుగు మంగమ్మవెంకటయ్య, శెట్టిపాలెం గ్రామ పంచాయితీ సర్పంచ్ మజ్జిగపు పద్మసుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు, వైద్యఆరోగ్య శాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో 18ఏళ్లు పూర్తి చేసుకున్న





ప్రతి ఒక్కరూ కంటివెలుగు కేంద్రంలో వైద్యపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కంటి వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు కళ్లజోడు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈఅవకాశాన్ని గ్రామ పంచాయితీ పరిధిలోని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ నక్క శేఖర్, ఎంపిడిఓ అజ్మీరా, దేవిక, మండల వైద్యాధికారి డా.సుచరిత, కంటి వెలుగు వైద్య సిబ్బంది డాక్టర్ రోహిత్‌రెడ్డి, పద్మ, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామపంచాయితీ వార్డు సభ్యులు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా మల్లేష్‌గౌడ్, కాట్రగడ్డ గోపాల్‌రావు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీని పరిశీలించిన అధికారి

తిరుమలగిరి 04 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలంలోని మామిడాల గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ జి.అనసూయ డ్రైనేజీలను గురువారం పరిశీలించారు. మామిడాల, కోక్యనాయక్ తండా గ్రామాల సెర్ప్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సైదులు, సెంటర్ నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

నూతనకల్ 04 ప్రభాతవార్త

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యపు కొనుగోలు వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి ఎం.నాగేందర్ ధాన్యం కొనుగోలు నిర్వాహకులకు సూచించారు. గురువారం మండల పరిధిలోని మిర్యాలలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకాల వర్షం కారణంగా ధాన్యం మొలకెత్తే అవకాశాలు ఉన్నాయని వాతావరణాన్ని బట్టి ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిర్వహకులు గోనే సంచులు, లారీలు సప్లై మిల్లర్లు ధాన్యం దిగుమతి ఆలస్యం వంటి సమస్యలను తమ దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వారి వెంట ఏపిఎం కరుణాకర్, పిఏసిఎస్ సిబ్బంది కనకటి శ్రీకాంత్, నరేష్, రైతులు తదితరులు ఉన్నారు.



## బాధిత కుటుంబానికి పరామర్శ

త్రిపురారం,4మే,ప్రభాతవార్త:

మండలంలోని మునగబాయి గూడెం గ్రామానికి చెందిన మర్రి సోవమ్మ(50) గురువారం ఆకస్మికంగా మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మాజి సర్పంచ్ బొప్పిడి అనంతరెడ్డి, బొర్రయ్య, మారయ్య, ,అంజయ్య, భిక్షమయ్య, వెంకన్న, తదితరులు ఉనఆ్నరు.

## విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

చండూరు,4మే,ప్రభాతవార్త:



చండూరు మున్సిపాలిటీలో గల హైస్కూల్ ముందు మాజి సర్పంచ్ యేశల సత్యనారాయణ , విగ్రహం ఏర్పాటుకు గురువారం పద్మశాలి కులపెద్దల ఆధ్వర్యంలో భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో కోమటి వీరేశం,కౌన్సిలర్ కోడి వెంకన్న, గుంటి వెంకటేశం, గాంధీజి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,పున్న సైదులు, జూలూరి అంజనేయులు, చిట్టిప్రోలు మహేష్, రాపోలు వెంకటేశం, తిరందాసు శ్రీనివాసులు , గంజి వెంకటేశం, రాపోలు జగదీష్, సాయిరాం, పద్మావతి ప్రింటర్స్ నందు, కర్నాటి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్

తిరుమలగిరి 04 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలంలోని మామిడాల, కోక్యనాయక్ తండా గ్రామాల్లోని ఐకెపి కేంద్రాలను మండల స్పెషల్ ఆఫీసర్ జి.అనసూయ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సైదులు, సెంటర్ నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తాటిపాముల రాములు కుటుంబానికి ఆర్థికసాయం

తిరుమలగిరి 04 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామానికి చెందిన తాటిపాముల రాములు దంపతులు రోడ్డు ప్రమాదంలో రాములు మరణించగా భార్య తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చేరింది. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య వారి కుటుంబానికి రూ.10 వేలు చికిత్స నిమిత్తం ఆర్థికసాయం అందజేసి వారి కూతుర్లను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాములు కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి మేడబోయిన యాదగిరి, మండల అధ్యక్షుడు వేల్పుల బంగారు రాజు, దీనదయాళ్, కౌన్సిలర్ హనుమంతు, మాజీ ఎంపిపి జేరిపోతుల శోభరాణి, గ్రామశాఖ అధ్యక్షులు దేవరాజ్, రోశయ్య, ఐలయ్య, మహేష్‌కుమార్, నాగరాజు, అంజయ్య, నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ నుండి డబ్బు చోరిచేసిన దొంగలు

నార్కట్‌పల్లి, మే 4 ప్రభాతవార్త

సినిమా ఫక్కీలో బ్యాంకు నుండి బయటికి వచ్చిన మహిళనుండి డబ్బులను దొంగిలించిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఒక మహిళ స్థానిక ఎస్‌బిఐ బ్యాంకు నుండి లక్ష రూపాయలు నగదును తన అవసరము మేరకు బ్యాంకు నుండి డ్రా చేసుకుని తన సంచిలో పెట్టుకుని బ్యాంకు బయటకు వచ్చి తన నివాసానికి బయలుదేరుతుండగా ఇద్దరు ద్విచక్రవాహన చోదకులు ఆమెను గమనించి బ్యాంకు నుండి బయటకు రాగానే ఆమె వద్దనుండి డబ్బును దొంగిలించి పారిపోయారు.ఇది గమనించిన బాధితురాలు వెంటనే కేకలు వేసినా అప్పటికే వారు పారిపోవడంతో స్థానికుల సహాయంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## విద్యార్థులు కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

తిప్పర్తి, మే 04, ప్రభాతవార్త:

తిప్పర్తి మండల కేంద్రంలోని నర్రా రాఘవరెడ్డి భవన్‌లో ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని తిప్పర్తి మాజీ జెడ్పిటిసి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. గురువారం నర్రా రాఘవరెడ్డి భవన్‌లో నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని సుధాకర్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మండల విద్యార్థులు యువకులు ఈ ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ఉపయోగించుకొని వారి నైపుణ్యత పెంపొందించుకోవాలని కోరారు. ఈ రోజుల్లో కంప్యూటర్ ఈ కరణ వేగవంతంగా పెరుగుతున్న తరుణంలో ప్రతి ఒక్కరూ కంప్యూటర్‌పై అవగాహన పెంపొందించుకోవాలని చురుకుగా తయారు కావడానికి దీనిని ఉపయోగించుకోవాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి, పుచ్చకాయల నర్సిరెడ్డి, ఉట్నూరి నారాయణరెడ్డి, మండల కార్యదర్శి మన్నెం భిక్షం, సిఐటియు మండల కన్వీనర్ భీమగాని గణేష్, ఆకిటి లింగయ్య, కెవిపిఎస్ మండల కార్యదర్శి గంటెకంపు రమణయ్య, మహిళా సంఘం నాయకురాలు జంజిరాల ఉమా, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - సర్పంచ్ శాగం శ్రవణ్‌కుమార్‌రెడ్డి

తిరుమలగిరి సాగర్, మే 04, ప్రభాతవార్త:



కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ శాగం శ్రవణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో అయన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ భౌతికంగా చూపు కోల్పోయిన వారికి తిరిగి చూపు ప్రసాధించడానికి చేపట్టిన కార్యక్రమమే కంటి వెలుగని అన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, అస్తమాలజీ డాక్టర్ సుదర్శన్, సూపర్ వైజర్ వెంకటేశ్వర్లు, సైదులు, విద్యా కమిటీ చైర్మన్ ఇరిగి నాగయ్య, వార్డు మెంబర్స్ మూగళ్ల మల్లయ్య, శాగం ప్రమీల, పసుపులేటి జ్యోతి, డీఈవో సరోజ, మంజుల, ఏఎన్ఎం విజయమ్మ, నాగెండ్ల భాస్కర్‌రెడ్డి, ఈగల యల్లయ్య, కుప్పాల అంజిరెడ్డి, అశావర్కర్స్ నాగరాణి, యల్లమ్మ, నాగమణి, సుమతి, సైదమ్మ, జయ తదితరులు ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎంపి కోమటిరెడ్డి

నార్కట్‌పల్లి, మే 4 ప్రభాతవార్త



ఆపదలో ఉన్నవారికి సహాయం అందజేసి మరోసారి మానవత్వం చాటుకున్నారు భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.మండలంలోని చౌడంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఆరవ వార్డు సభ్యులు చెరుకుపల్లి ఎల్లమ్మ కుమారుడు రవి అనారోగ్యంతో ఇటీవలి మృతి చెందగా తక్షణ సాయంగా 10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసిన ఆయన గురువారం మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్యద్వారా మరో 50 వేల రూపాయల సహాయాన్ని వారి భార్యా కుటుంబ సభ్యులకు అందజేశారు.అన్ని విధాలుగా వారిని ఆదుకుంటామని ఫోన్ ద్వారా భరోసానిచ్చారు.కార్యక్రమంలోయల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి, స్థానిక ఉపసర్పంచ్ దామర ఉదయ్ కుమార్, దూడల సైదులు, మర్రి ప్రభాకర్ రెడ్డి, చెరుకుపల్లి సైదులు, చెరుకుపల్లి శాంతి కుమార్, బక్కయ్య, దేశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చెరుకుపల్లి రవి, దామర రాములు, చెరుకుపల్లి రవి, దామర రాములు, చెరుకుపల్లి సురేశ్,గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలుకుబడి ఉన్నవారికే కాంటాలు

నార్కట్‌పల్లి, మే 4 ప్రభాతవార్త



ఒక వైపు ఎప్పుడు వరా ్షలు వస్తాయో తెలియక ధాన్యం తడిసిపోకుండా ఉండాలని నిత్యం భగగవంతుణ్ని ప్రార్థిస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాలవద్ద తమ వంతు కోసం రైతులు నిరీక్షిస్తుండగా మరో వైపు పలుకుబడితో తమకు సంబంధించిన వారి ధాన్యాన్ని కాంటా పెట్టిస్తూ ఆ రైతులకు పడిగాపులు మిగులుస్తున్నారు నాయకులు అని ఆరోపిస్తున్నారు రైతులు.మండలంలోని అక్కెనపల్లి ఐకెపి సెండర్లో సీరియల్‌లో ఉన్న బండ్లను కాంటాలు అవడం లేదంటూ సాకులు చూపుతూ వారిని పక్కకు తప్పించి పలుకుబడితో వచ్చిన వారి ధాన్యాన్ని కాంటా పెట్టించి లోడింగ్ చేయిస్తున్నారని సరియల్‌లో ఉన్న రైతులు ఆరోపించారు .ఈ విషయమై మండల ఏపిఎం శ్రీనివాస్‌కు సమాచారం అందించడానికి ఫోన్ చేసినా ఎటువంటి సమాధానం రాలేదని వారు వాపోయారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన నాయకులైనా తమ పరిస్థితిపై దృష్టి సారించాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం కేంద్రం దాకా వచ్చిన తరువాత కాంట వేయకపోవడంతో వారు తీవ్రమనస్థాపానికి గురవుతున్నారు.అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.లేదంటే విషయాన్ని కలెక్టరు దృష్టికి తీసుకువెళతామని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తూ తమ బాధను వెలిబుచ్చారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నార్కట్‌పల్లి, మే 4 ప్రభాతవార్త



నార్కట్పల్లి మండల ప్రజలు చిరకాలంగా వేచి చూస్తున్న బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ట్రయల్ రన్ గురువరాం విజయవంతం కావడంతో నియోజకవర్గ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ప్రాజెక్టు వద్ద ఆయన భారీ చిత్రపటాన్ని ఏర్నాటు చేసి రైతులు మరియు భారాసా నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పుష్పాబిషేకం మరియు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టును సందర్శించడానికి త్వరలో ముఖ్యమంత్రినిఇక్కడికి తీసుకువస్తామని ఆయన అన్నారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు యానాల అశోక్ రెడ్డి,ఎంపిటిసిలు చిరుమర్తి యాదయ్య,మేకల రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి , పుల్లెంల వెంకట్, నడింపల్లి మహేశ్,రాగిరి శివశంకర్,వివిధ గ్రామాల రైతులు, ప్రజాప్రతినిధులు , నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లకు సహకరించండి

త్రిపురారం,4మే,ప్రభాతవార్త:

మండలంలోని ఐకెపి పాక్స్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించేందుకు మిల్లర్లు, లారీ యజమానులు సహకరించాలని నిడమనూరు ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కొణతాలపల్లి , కంపసాగర్ తదితర కొనుగోలు కేంద్రాలను ఎపిఎంఎస్ అశోక్ కుమార్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కొనుగోలు కేంద్రాలలో ఉన్న నిల్వ ఉన్నధాన్యం రాశులతోపాటు కాంటాలు వేసిన ధాన్యం బస్తాలను, కలిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోళ్ల సరళి, లారీల రాక , ఎగుమతుల వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన కాంటాలు వేసిన ధాన్యాన్ని



కదిలించేందుకు గుత్తేదారులు, మిల్లర్లతో ఫోన్లో మాట్లాడారు. రైతుల ఆవేదనను స్వయంగా చూసిన ఆయన చలించారు. పరిస్థితుల్లో ఎలాంటి మార్పు రాకపోవడంతో ఆయన సంబంధిత మిల్లర్లను , లారీ యజమానులను కలిసి అవసరమైన లారీలు పంపించేలా చర్యలు చేపట్టారు. ఆయన వెంట సిసి దేవ్‌సింగ్ ,తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఈత స్విమింగ్‌పూల్స్‌లోనే నేర్పించాలి



కొండమల్లేపల్లి, మే 4 ప్రభాతవార్త

పాఠశాలలు వేసవి సెలవులు ప్రకటించిన దృష్ట్యా పిల్లల ఈత స్విమ్మింగ్ పూల్స్ లోనే ఈత నేర్పించాలని పిల్లల తల్లిదండ్రులకు సిఐ శ్రీనివాసులు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. గురువారం మండలంలోని దొరియాల పరిధిలో జలవిహార్ స్విమ్మింగ్ పూల్‌ను వారు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు సరదాకోసం మిత్రులతో కలిసి సమీపంలో ఉండే చెరువులు, బావుల్లో ఈతకు వెళ్లకుండా తల్లిదండ్రులు చూసుకోవాలని, పిల్లలు ఈతకు వెళ్లి ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. సరదాకు వెళ్లిన పిల్లలకు వాటిలోతు తెలియక ప్రమాదంగా మారే అవకాశం ఉందన్నారు. స్విమ్మింగ్ పూల్ యజమానులు తప్పనిసరిగా పిల్లలకు ఈత నేర్పే కోచ్‌ల సమక్షంలోనే ఈత నేర్పాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ వీరబాబు, వార్డు సభ్యుడు బొడిగె శంకర్‌గౌడ్, బలసా రాజు(ఐద రాజు), గుంటోజు శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె



అడ్డగూడూరు ప్రభాతవార్త:

రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న కార్యదర్శుల 7వ రోజు శాంతి యుత నిరవధిక సమ్మెలో భాగంగా అడ్డగూడూరు మండలంలోని అన్ని గ్రామపంచాయతీల సిబ్బంది సంఘీభావం తెలిపి, మద్దతుగా వంట వార్పు ఏర్పాటు చేయడం జరిగింది. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించి రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు కంమగట్ల కృష్ణయ్య, మండల బాధ్యులు ఎండి.ఇస్మాయిల్, నరేష్, వెంకటేష్, శ్రీశైలం, గిరిబాబు, చంద్రశేఖర్, స్వామి, ఉదయ్, వెంకటేష్, శైలజ, భాగ్యలక్ష్మి, అనిత తదితరులు పాల్గొన్నారు.

## నిరవధిక సమ్మెకు హాజరైన సర్పంచ్ జెన్నాయికోడె నగేష్

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



జేపీఎస్ అండ్ ఓపీఎస్‌లను రెగ్యులర్ చేయాలని గత ఏడు రోజులుగా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో శాంతియుత నిరవధిక సమ్మెకు మద్దతుగా ఆత్మకూరు సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస ఇంద్రారెడ్డికవిత హాజరయ్యారు. వంట వార్పు ప్రోగ్రంలో సర్పంచ్ హాజరు అయి జూనియర్ పంచాయతీ కార్యదర్శులను, అవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని అన్నారు. ఈ ప్రోగ్రాంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

పల్లెర్ల గ్రామంలో సీఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ కంటి వెలుగు ప్రోగ్రామ్ ద్వారా ప్రతి పల్లెలో ఎవరికైనా కంటి సమస్యలు లేకుండా సామాన్య ప్రజలకు కంటి వైద్యం అందుబాటులో ఉంచడం ఎంతో ఉపయోగంకరంగా ఉంటుందని, ప్రతి ఊర్లో కంటి వెలుగు ప్రోగ్రాం ద్వారా కంటి వైద్య నిపుణులు ద్వారా పరీక్షలు చేయించి చికిత్సలు చేసి కంటి అద్దాలు ఇవ్వడం కోసం గురువారం పల్లెర్ల గ్రామంలో కంటి వెలుగు ప్రోగ్రాం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లెర్ల సర్పంచ్ నాయిని నరసింహారెడ్డి, ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, వార్డు సభ్యులు సోలిపురం నరసింహారెడ్డి, పెద్దగాని వెంకన్న, నాయిని లావణ్య, వస్తువుల నిర్మల, కంటి వైద్య నిపుణులు, ఆశ వర్కర్లు, గ్రామ పెద్దలు, గ్రామప్రజలు పాల్గొన్నారు

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం


గుండాల ప్రభాతవార్త:



చరిత్రలో నిలిచిపోయేలా రైతు భీమా తరహాలో గీత కార్మికులకు బీమా సౌకర్యం కల్పించిన సీఎం కేసీఆర్, అందుకు తోడ్పడ్డ గీత కార్మిక సంఘం మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ల చిత్రపటానికి జిల్లా, మండల కల్లుగీత కార్మిక సంఘం సహకార సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద గీతా కార్మికులు సీఎం కేసీఆర్, మంత్రి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేసి అభినందనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గీతా కార్మిక సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. చేతివృత్తులకు చేయూత నివ్వడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక దృష్టి సారించడం అభినందనీయమని కొనియాడారు. గీత కార్మిక సహకార సంఘం జిల్లా, మండల నాయకులు సూదగని రామచంద్రయ్య గౌడ్, గిరి కత్తుల శ్రీనివాస్ గౌడ్, నోముల యాకన్న గౌడ్, పొడిచేటి వెంకన్న గౌడ్, భూసిగంపల పరుశురాములు గౌడ్, ఎలుకట్టి చిన్న సోమయ్య గౌడ్, సూదగాని సత్యనారాయణ, నాగెల్లి రమేష్, గిరికత్తుల ఎల్లయ్య, మురళి, కారుపోతుల ఐలయ్య, సత్తయ్య, పొడిశెట్టి యదయ్య, బత్తిని చిటుకలయ్య పాల్గొన్నారు.

## సాగర్ బుద్ధ వనంలో 2567వ బుద్ధ జయంతి ఉత్సవం

నాగార్జునసాగర్, మే 04, ప్రభాతవార్త:



నాగార్జున సాగర్ బుద్ధవనంలో నేడు 2567వ బుద్ధ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు బౌద్ధ భిక్షువులు ప్రత్యేక ప్రార్థనలతో ప్రారంభమవుతున్నారు. యుజిసి పూర్వాధ్యక్షులు సుఖదేవ్ తోరట్ మెన్సికాంగ్ ధర్మశాల టిబెట్ హెర్బల్ కేంద్రం వారి ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తారని అన్నారు. సాయంకాలం ప్రారంభమయ్యే కార్యక్రమంలో పర్యాటకశాఖ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, స్థానిక ఎమ్మెల్యే భగత్‌కుమార్, మంత్రి శ్రీనివాస్‌గౌడ్, పర్యాటకశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్, సుల్తానియా, టూరిజం ఎండి మనోహర్ బౌద్ధ భిక్షులు పాల్గొంటారని అన్నారు.

## అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి, మే 4 ప్రభాతవార్త



మండలంలోని నెమ్మానిని గ్రామంలో నూతనంగా ప్రతిష్ఠాపన చేసిన మారమ్మ దేవాలయంలో గ్రామస్థులు నిర్వహించిన అమ్మవారి పండుగలో నియోజకవర్గ మాజి శాసన సభ్యులు వేముల వరేశం హాజరయి ప్రత్యేర పూజలు నిర్వహించి అమ్మవారి పండుగ నిర్వహణకు గాను తన వంతు విరాళంగా 20 వేల రూపాయలను అందజేశారు.ఆయన వెంట స్థానిక నేతలు నాయకులు తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు.

## ఆపద సమయంలో ఆదుకున్న కిరణ్‌రెడ్డి

వేములపల్లి, మే 4 ప్రభాతవార్త



వేములపల్లి మండలం మొలకపట్నం గ్రామానికి చెందిన గాదె రవిని ప్రమాదవశాత్తూ తేనెటీగల దాడిలో తీవ్రంగా గాయపడ్డారు. నిరుపేద కుటుంబానికి చెందిన గాదె రవి ప్రైవేటు ఆస్పత్రిలో వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నాడు. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాదూరి కిరణ్ రెడ్డి రవిని ఆస్పత్రికి తీసుకెళ్లి తన సొంతఖర్చులతో వైద్యం చేయించడం జరిగింది. ఆపద సమయంలో ఆదుకొని అండగా నిలిచిన మనసున్న మారాజు పాదూరి కిరణ్‌రెడ్డికి రవి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాష్ట్ర గీత కార్మిక చైర్మన్‌గా రవికుమార్ ఎంపిక

చండూరు,4మే,ప్రభాతవార్త:



రాష్ట్ర గీత కార్మిక కమిటి చైర్మన్‌గా చండూరు మండలం బోడంగిపర్తి గ్రామానికి చెందిన పల్లె రవికుమార్ గౌడ్ ఎంపిక అయ్యారు. ఆయన ఎంపిక పట్ల మండల గౌడ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మాదగోని ఆంజనేయులు, మాదగోని ప్రతాప్, బోడ బాస్కర్,సరికొండ వెంకన్న, కోయిగూర అనిల్ ,పాల్గొన్నారు.

## కార్యదర్శుల ధర్నాకు సంఘీభావం తెలిపి విరాళం అందజేసిన పల్లె పహాడ్ సర్పంచ్

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపి రూ.10వేలు విరాళాన్ని పల్లెపహాడ్ సర్పంచ్ సొక్కుల మోహన్‌రెడ్డి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రతినిత్యం అందుబాటులో ఉండి, ప్రజా సమస్యలను పరిష్కరించటంలో ప్రభుత్వ అధికారులుగా ముందుండి ప్రజలను మమేకంగా గ్రామ సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేసే గ్రామ కార్యదర్శులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ప్రభుత్వం వాళ్లకు తగిన విధంగా న్యాయం చేసే విధంగా చూడాలని కోరారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు తమ కష్టకాలంలో తమకు విరాళం అందజేసినందుకు సర్పంచ్ మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, లాలయ్య, మనీ ప్రసాద్, వెంకటేష్, సాయికుమార్, కొండయ్య పాల్గొన్నారు.



## శ్రీ సుదర్శన నరసింహ హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

తుర్కపల్లి ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో గల శ్రీ వెంకటగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం నిర్వహించిన శ్రీ సుదర్శన నరసింహ హోమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, పురోహితుడు రామాకాంత్ శర్మ, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చల్లూరులో మేడారం జాతర తేదీలు ఖరారు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం చల్లూరు సమీపంలో మొదటి మేడారం జాతరాల తేదీలను ఖరారు చేశారు. మేడారంలో జరిగే సమయంలోనే చల్లూరులో కూడా జాతరను నిర్వహించనున్నారు. దీంతో వచ్చే ఏడాది 2024 ఫిబ్రవరి నెలలో చల్లూరు మేడారం జాతర జరగనుంది. 2024 ఫిబ్రవరి 21వ తేదీ మాఘ శుద్ధ పంచమి బుధవారం రోజున సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభ సూచికగా మండమెలిగే పండుగ శుద్ధి కార్యక్రమం చేపడతారన్నారు. ఫిబ్రవరి 21 మాఘశుద్ధ ద్వాదశి బుధవారం రోజున సారలమ్మ గద్దెపైకి రానుందని, అదే రోజు గోవిందరాజులు, పగిడిద్ద రాజులు గద్దెలపై కొలువదీరనున్నారని, ఫిబ్రవరి 22వ తేదీ మాఘశుద్ధ త్రయోదశి గురువారం సమ్మక్క గద్దెపైకి రానుందని, 23వ తేదీ మాగశుద్ధ చతుర్దశి శుక్రవారం గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క సారలమ్మలను భక్తజనులు కొలుస్తూ దర్శనాలు చేసుకొని మొక్కులు చెల్లించుకోనున్నారని వివరించారు. ఫిబ్రవరి 24 మాఘశుద్ధ పౌర్ణమి శనివారం సమ్మక్క సారలమ్మ, గోవిందరాజులు, పగిడిద్ద రాజులవన ప్రవేశం జరగనుందని, ఫిబ్రవరి 28వ



తేదీ మాఘశుద్ధ పంచమి బుధవారం తిరుగువారం పండుగతో జాతర పరిసమాప్తమవుతుందని తెలిపారు. అందుకోసం ఇప్పటి నుండే ఏర్పాట్లను చేస్తున్నట్లు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించనున్నట్లు గ్రామస్తులు చెప్పారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం వెంకటాపురం గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరి అయిన రూ.10వేల విలువగల చెక్కును లబ్ధిదారులు మంగ నరేష్‌కు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి చామకూర గోపాల్ గౌడ్, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నక్కిర్త కనకరాజు, గ్రామశాఖ అధ్యక్షులు వస్పరి రవి, యూత్ అధ్యక్షులు శిరీష్ గౌడ్, ఐలయ్య, బిక్షపతి, వస్పరి మల్లేష్, బి.ధనరాజు, బయన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## రాజాపేట ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి బదిలీ

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట ఎస్సైగా చక్కటి విధులు నిర్వర్తించిన జి.శ్రీనివాసరెడ్డి బదిలీ అయ్యారు. గురువారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. బొమ్మలరామారం పోలీస్ స్టేషన్‌కు శ్రీనివాస్ రెడ్డి బదిలీ కాగా ఆయన స్థానంలో ఉప్పల్ నుండి రాజాపేట పోలీస్ స్టేషన్ సుధకర్‌రెడ్డి బదిలీపై రానున్నారు.

## 16వ రోజుకు చేరుకున్న వీవోఏల సమ్మె

### - స్పందించని ప్రభుత్వం

నిర్మల్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ముందర వీవోఏల సమ్మె గురువారం 16వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మె ప్రారంభించి 16 రోజులైనప్పటికీ కూడా ప్రభుత్వం పట్టించుకోకపోవడం విడ్డూరమని వీవోఏల సంఘం పేర్కొంది. ఈ సంఘం ద్వారా గ్రామస్థాయిలో మహిళా సాధికారత సాధించుకోవడానికి ఎన్నో అభివృద్ధి పనులు కుంటుపడిపోయాయని సంఘం అధ్యక్షులు పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మా న్యాయమైన పోరాటానికి సానుకూలంగా స్పందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకవేళ మా సమస్యలపై స్పందించకపోతే మునుముందు తీవ్ర పరిణామాలు ఏర్పడతాయని వీవోఏల సంఘం పేర్కొంది. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నుంచి వీవోఏలు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీ లక్ష్మీనరసింహ జన్మదిన వేడుకలు



ముథోల్, ప్రభాతవార్త :

ముథోల్ మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామంలో గురువారం రోజు శ్రీ లక్ష్మీ నర్సింహాస్వామి జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ నర్సింహ స్వామి మందిరంలో గ్రామస్తులు పల్లకి సేవ, మహిళా భక్తులందరూ లక్ష్మీదేవి సహస్ర కుంకుమార్చన, శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి కళ్యాణ మహోత్సవం వేద పండితులు సాయి వైభవ్ శర్మ, సాయి భార్గవ్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రాలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి లావణ్య రవీందర్‌రెడ్డి, సర్పంచ్ స్వర్ణలత, దత్తాద్రి, గ్రామస్థులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వెంకటస్వామికి ఘన సన్మానం

నిర్మల్, ప్రభాతవార్త :



ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణానికి చెందిన కుంటోళ్ల వెంకటస్వామిని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఆయనకు నిర్మల్ టిఎన్జీవో భవనంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఎళ్లవేళలా నావంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు, సూర్యకాంత్, గోవింద్ నాయక్, రోహిదాస్, సుంకెట పోశెట్టి, మారోజు గంగాధర్, నట్టిసాయన్న, జాదవ్ అశోక్ నాయక్, పురుషోత్తం, రవీందర్, గైన భోజన్న, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అందజేత

### - సెల్‌ఫోన్ పోతే పోలీసు స్టేషన్ ఫిర్యాదుచేయాలి

పెంబి, ప్రభాతవార్త :



తాటిగూడ గ్రామానికి చెందిన భుక్య సుభాష్ జనవరి 12 తేదీన తన సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. ఇట్టి విషయంపై పెంబి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా టెక్ టీం రైటర్ వి.నవీన్ కుమార్ సిఈఐఆర్ ద్వారా మొబైల్‌ని ట్రేస్ చేసి మొబైల్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం బాధితునికి ఎస్సై రజినీకాంత్ మొబైల్‌ను గురువారం అప్పగించారు. ఎవరైన తమ మొబైల్ పోగొట్టుకున్నట్లయితే పోలీస్‌స్టేషన్‌కి వచ్చి ఫిర్యాదు చేయాలని అన్నారు.

## అన్నదాతలకు అండగా కేసీఆర్ పాలన

లోకేశ్వరం, ప్రభాతవార్త :



లోకేశ్వరం మండలంలోని పిప్రి, నగర్ గ్రామాలలో పీఏసిఎస్ ఆధ్వర్యంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. పీఏసిఎస్ చైర్మెన్ రత్నాకర్‌రావు మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని ఎన్నో సంక్షేమ పథకాలను మన రాష్ట్ర ప్రభుత్వం మన తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిందన్నారు. అందులో భాగంగానే మునుపెన్నడూ లేనివిధంగా అన్ని గ్రామాలలో గిట్టుబాటు ధరతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేస్తుందన్నారు. రైతులెవరూ దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మామిడి నారాయణరెడ్డి, మండల బీఆర్ఎస్ కన్వీనర్ కరిపె శ్యామసుందర్, సర్పంచ్ ముత్తవ్వ సాయన్న, ఎంపిటిసి రాణి అనిల్, వెంకటరావు, గ్రామ విడిసి సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## వ్యక్తులపై తేనెటీగల దాడి

పెంబి, ప్రభాతవార్త :

ఉపాధిహామీ పనులు చేస్తున్న వ్యక్తులపై తేనెటీగలు దాడి చేసిన ఘటన మండలంలోని నాగపూర్ గ్రామ రావి చెరువులో జరిగింది. వివరాల్లోకి వెళ్తే నాగాపూర్ గ్రామ రావి చెరువులో పనిచేసే ఉపాధి కూలీలు పాలకుంట విజయ, పాలకుంట ఎల్లవ్వ, బోను రఘుపతి, బోను సురేఖలపై దాడిచేయగా వారికి తీవ్ర గాయాలు అయ్యాయి. మరికొంత మంది నీటిలో, కొంతమంది వాటి దాడికి పరుగులు తీశారు. గాయపడ్డ వారు ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

# కొనసాగుతున్న సీపీఐ ప్రజాపోరు యాత్ర

బెల్లంపల్లి, ప్రభాతవార్త



కాసిపేట మండలం కోమటిసెను గ్రామంలో ప్రజాపోరు యాత్రను ప్రారంభించిన సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ప్రజాపోరు యాత్రకు నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్ నేతృత్వంలో 15వ రోజు కొనసాగుతుంది. వీరితో పాటు ప్రజాపోరు యాత్ర, దళసభ్యులు దాగం మల్లేష్, దాడి గట్టయ్య, జాడి పోశం, గొనే సత్యం, దాగం రాయలింగు, వీరి ఆధ్వర్యంలో ప్రజాపోరు యాత్ర కొనసాగుతుంది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కొరకు సిపిఐ చేస్తున్న ప్రజాపోరు యాత్రను ప్రజలు ఆదరించాలని కోరారు. దేశంలో బిజేపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న, సింగరేణి ప్రవైటీకరణ చేస్తున్న బిజేపికి వ్యతిరేకంగా ప్రజాపోరు యాత్రను జయప్రదం చేయండి అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని పోడు వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలి బెల్లంపల్లి నియోజకవర్గంలో ప్రతి ఇంటికి గోదావరి నీరు అందించాలని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి ప్రతి ఎకరానికి సాగునీరు అందించాలి అర్హులైన వారందరికి తెల్లరేషన్ కార్డులు ఇవ్వాలి పేదలకు డుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే మంజూరు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు.

# అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**- బిజెపి రాష్ట్ర నాయకుడు సునీల్‌రెడ్డి**

మంథని - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గం అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఈ ప్రాంతంలో నిరుదో ్యగ సమస్యను తొలగించటానికి ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయాల్సి న అవసరం ఉందని బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి అన్నారు. గురువారం ఫ్రెండ్స్ క్లబ్‌లో విద్యార్థి యువత అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథనిని ఇంతకాలం పాలించిన ఇక్కడ ఒక మంచి ఆసుపత్రిని ఏర్పాటు చేయలేకపోయారని అదేవిధంగా నిరుద్యోగ సమస్యలను పారద్రోలటానికి పరిశ్రమలు ఏర్పాటు చేయలేదన్నారు. ఈ ప్రాంతం నుండి ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి, స్పీకర్, మంత్రులు అయినను ఈ ప్రాంత తలరాత మారలేదన్నారు. మంథని పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదన్నారు. అభివృద్ధి పేరుతో బొక్కలవాగులో కోట్లాది రూపాయలను ఖర్చుచేశారని అదేవిధంగా మంథని ప్రాంతంలో కాళేశ్వరం ప్రాజెక్టుఉన్నను ఈ ప్రాంతానికి ఏలాంటి ఉపయోగం లేకుండా పోయిందన్నారు. ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ మూలంగా వేలాది ఎకరాలు నీటమునిగిపోతున్నాయని ఆయన అన్నారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును వెంటనే పూర్తి చేసి రైతుల కష్టాలను తొలగించాలన్నారు. మంథని ప్రాంతంలో నాయకులు ఒకరినోకరు తిట్టుకుంటున్నారని అభివృద్ధి గురించి పట్టించుకోవటం లేదన్నారు. ఆమెరికాలో ఉన్నత ఉద్యోగాన్ని వదిలేసి మంథని ప్రాంత అభివృద్ధి కోసం వచ్చానని డబ్బులు సంపాదించాలనే కోరిక తనకు లేదన్నారు. మంథనిలో పీజీ కళాశాల, మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయాల్సి న ఆవశ్యకత ఉందన్నారు. విద్యార్థి యువత అధ్యక్షుడు కొండేల మారుతి ఆధ్యక్షతన జరిగిన ఈ ముఖాముఖి కార్యక్రమంలో అసెంబ్లీ కోకన్వీనర్ నాంపల్లి రమేశ్, కొండపాక సత్యప్రకాశ్, భోగోజు శ్రీనివాస్, చిలువేరి సతీష్, ఎడ్ల సదాశివ్, బోయిని నారాయణ, బూడిద తిరుపతి, పోతరవేక క్రాంతికుమార్, రాపర్తి సంతోష్, ఎడ్ల సాగర్, సూర్య తదితరులు

# మంథని నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తాం

మంథని - ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత కెసిఆర్ సారథ్యంలో రాష్ట్రం అన్నివిధాలుగా అబివృద్ధి చెందుతుందని దీనిలో భాగంగా మరోసారి మంథనిలో బిఆర్ఎస్ జెండా ఎగురవేయానికి పార్టీ పటిష్టతకు కృషిచేస్తామని బిఆర్ఎస్ నాయకులు బెల్లం కొండ నర్సి ంగరావు, సింగరేణి రిటైర్డు ఆఫీసర్ కొమ్మిడి భూంరెడ్డి అన్నారు. గురువారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంథనిలో మరోసారి బిఆర్ఎస్ జెండా ఎగువేయటానికి తాము క్రియాశీలక రాజకీయాల్లోకి రావటం జరిగిందన్నారు. దేశంలో కెసిఆర్‌ను ప్రధానిగా, రాష్ట్రంలో కెటిఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడాలని రాష్ట్ర ప్రజలుభావిస్తున్నారని వారు అన్నారు. ఇక నుండి మంథని నియోజకవర్గం ప్రజలతో మమేకమై బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారం కోసం కృషిచేస్తామన్నారు. తమకు మంథని ప్రాంత ప్రజలతో సత్స సంబంధాలు ఉన్నాయని బిఆర్ఎస్ పార్టీపట్ల కొంత దుష్ప్రచారం జరుగుతుందని దానిని తిప్పికొట్టాల్సి న అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి మల్యాల



రాంచెందర్‌గౌడ్, పొన్నం రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

తొర్రూరు రూరల్, మే4, ప్రభాతవార్త

వెసవికాలం దృష్ట్య ప్రజలందరు అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి వరంగల్ జిల్లా అగ్నిమాపక అధికారి మామిడి భగవాన్‌రెడ్డి అన్నారు. గురువారం తొర్రూరు మున్సి పల్ పరిధిలోని రామకృష్ణధియెటర్, వెంకటేశ్వరథియెటర్, భారత్ గ్యాస్‌గోదాంను తనిఖీ చేశారు. పలు హాస్పటల్స్ ను క్షణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..



500గజాల పైబడి నిర్మాణాలకు ఫైర్‌సెప్టి, నో అబ్జక్షన్ సర్టిఫికెట్ కలిగి ఉండాలన్నారు. వెసవిలో ప్రమాదాలు ఎక్కువ జరిగే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఫైర్‌సెప్టి యాక్ట్ ప్రకారం నివాస, నివాసేతర 15మీటర్లు దాటిన అన్ని రకాల భవనాలు ఫైర్‌సెప్టి నిబందనలు పాటించాలన్నారు. ఈ

# కేజీబీవీలో బదిలీల కోసం దరఖాస్తుల ఆహ్వానం

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని సమగ్ర శిశు ప్రాజెక్టు పరిధిలోని కేజీబీవీలో పనిచేస్తున్న ఉద్యోగుల బదిలీల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈఓ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు

# కుమ్మర సంఘం నాయకుడి జన్మదినం సందర్భంగా అంబలి పంపీణీ

మంచిర్యాల, ప్రభాతవార్త



రాష్ట్ర కుమ్మర సంఘం రాజకీయ విభాగం అధ్యక్షుడు కొత్తపల్లి రమేష్ తన 48వ పుట్టిన రోజు సందర్భంగా జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆసుపత్రిలో గర్భిణిలకు అంబలి పంపీణీ చేసే సేవాగుణం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బీష్మమాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇలాగే పుట్టిన రోజు సందర్భంగా తమకు తోచినంత సేవ కార్యక్రమాలు చేయాలని సూచించారు. రమేష్ నిండు నూరేళ్ల ఆయూరోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ తానిపర్తి



సుల్తానాబాద్, ప్రభాతవార్త.

మండలంలోని నారాయణపూర్ ఉప సర్పంచ్ ఎర్రవెల్లి రామారావు తండ్రి ఎర్రవెల్లి తిరుపతి రావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా, వారి కుటుంబ సభ్యులను ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాద్ రావు గురువారం పరామర్శించారు. ఆయన వెంట బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రవెల్లి వేణుగోపాల రావు, గ్రామ సర్పంచ్ మూల సరోజన హరీష్, బొంతకుంటపల్లి మాజీ సర్పంచ్ జూపల్లి రాజేశ్వర్ రావు, పెరకపల్లి ఎంపిటిసి ఫకీర్ యాదవ్, నాయకులు పొన్నం పరుశరాములు గౌడ్, సతీష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ముందు జాగ్రత్త చర్యలతో అగ్ని ప్రమాదాల నివారణ



**- పెద్దపల్లి స్టేషన్ అగ్నిమాపక అధికారి డి.శ్రీనివాస్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని అప్రమత్తంగా ఉంటూ అగ్ని ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని పెద్దపల్లి స్టేషన్ అగ్నిమాపక అధికారి దేవనంది శ్రీనివాస్ అన్నారు. గురువారం స్తానిక ఐటిఐ కళాశాల ఎదురుగా గల రిలయన్స్ ట్రెండ్స్ షాపింగ్ మాల్‌లో తనిఖీలు నిర్వహించి, అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవాల్సి న జాగ్రత్తలు, ఒక వేళ అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు నియంత్రించేందుకు తీసుకోవాల్సి న చర్యలపై, అలాగే ఫైర్ సేఫ్టీ యంత్రాలను వినియోగించే అగ్ని ప్రమాదాలను

# కెటిఆర్ పర్యటన అడ్డుకుంటాం...

- ఆర్ఎఫ్‌సిఎల్‌లో, ఓసిపి 5లో, మెడికల్ కళాశాలలో ఉద్యోగాల కుంభకోణాల లెక్క తేలుస్తారా ?
- ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు డబ్బులు వాపస్ ఇప్పించిన తరువాతే ఇక్కడికి మంత్రి రావాలి
- రామగుండం నగర పాలక అభివృద్ధిపై ప్రకటన చేయాలి - సిపిఐ నగర సహాయ కార్యదర్శి మద్దెల దినేష్ డిమాండ్

<u>గోదావరిఖని, ప్రభాతవార్త.</u>

రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉద్యోగాలు పెట్టిస్తానని చెప్పి ఎమ్మెల్యే అనుచరులు ఒక్కో నిరుద్యోగి నుంచి ఏడు నుంచి పన్నెండు లక్షల రూపాయల వరకు అక్రమంగా వసూలు చేశారని, కొంత మంది ఎరువుల ఫ్యాక్టరీలో లోడింగ్, అన్‌లోడింగ్ విభాగంలో హమాలీ పని కల్పించారని, ఇంకా కొంత మందికి ఉపాధి కల్పించలేదని, కోట్లాది రూపాయలు ఎమ్మెల్యే అనుచరులతోపాటు ఇంకా వారి పార్టీలకు చెందిన రాజకీయ నాయకులను దళారులను ఏర్పరుచుకొని అందినకాడికి దండుకొని కోట్లాది రూపాయలు వసూలు చేసిన విషయాన్ని మంత్రి తేలుస్తారా అని సిపిఐ రామగుండం నగర సహాయ కార్యదర్శి మద్దెల దినేష్ ప్రశ్నించారు.

కుంభకోణంకి తెరలేపి బాధితులకు న్యాయం చేయకుండా అక్రమార్కులకు, అవినీతి పరులకు స్థానిక ఎమ్మెల్యే వంత పాడుతున్నారని, బాధితులు ఆత్మహత్యలు చేసుకునే విధంగా ప్రేరేపించి బాధితులకు న్యాయం చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తూ పూజ చేస్తా అని ఎమ్మెల్యే మాట్లాడటం సబబేనా అని ఆయన పేర్కొన్నారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ బాధితులకు న్యాయం చేయకుండా, వసూలు చేసిన లక్షలాది రూపాయలు ఇప్పించకుండా అఖిల పక్ష కమిటీ వేసి కాలయాపన చేస్తూ ఆర్థిక నేరస్తులను కాపాడుతున్నారని ఆయన విమర్శించారు.



అదేవిధంగా నూతనంగా సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో ప్రారంభమైన మెగా ఓసిపి 5 గోదావరిఖనికి విషమంగా మారిందని, రోజు మధ్యాహ్నం భూకంపం తెప్పించే విధంగా బ్లాస్టింగ్‌లు జరుగుతుంటే ఒక్క రోజు కూడా స్థానిక ఎమ్మెల్యే ప్రజల పక్షాన మాట్లాడకుండా ఓసిపి 5 కాంట్రాక్టర్లతో మిలాకత్తై కొంత మంది అధికార పార్టీకి చెందిన కార్పొరేటర్‌లను, తన అనుచరులు, బ్రోకర్‌లుగా పెట్టుకొని స్థానిక నిరుద్యోగుల నుంచి వేలాది రూపాయలు వసూలు చేసి ఉద్యోగాలు పెట్టించారని ఆయన ఆరోపించారు.

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో నూతనంగా నిర్మించిన మెడికల్ కళాశాలలో కూడా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు అమ్ముకుంటూ, కాంట్రాక్టులు, కమీషన్లు దండుకోవడం ఎమ్మెల్యేకు, అతని అనుచరులకు అలవాటైపోయిందని ఆయన విమర్శించారు.

మున్సిపల్ కార్పొరేషన్‌లో చివరికి పారిశుద్ధ్య ఉద్యోగాలలో, డబుల్ బెడ్ రూం ఇండ్లు, దళిత బంధు తదితర అంశాలపై జరిగిన అవినీతి అక్రమాలు జరిగాయని, వీటన్నింటిపై విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీలో ఉద్యోగాల కోసం జరిగిన కోట్ల కుంభకోణం, నిరుద్యోగుల ఆత మృత్యులు, ఆత్మహత్య ప్రయత్నాలు, బాధితులు తీవ్ర మనస్థాపం చెందుతున్నారని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఇసుక మాఫియా, భూ మాఫియా అంతా అవినీతి మయంతో రామగుండం అభివృద్ధి శూన్యంగా మారిందని ఆయన ఆరోపించారు. ప్రతి డివిజన్‌లో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని, మ ఉరికి కాలువలు లేవని, మిషన్ భగీరథ పైప్‌లైన్ ద్వారా వచ్చే నీరు అంతా లీకేజీ కారణంగా మురికి నీరు సరఫరా అవుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా రామగుండం నగర పాలక సంస్థను రామగుండం అర్బన్ డెవలప్‌మెంట అథారిటీగా మార్చి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.

# వాతావరణ సమతౌల్యతను కాపాడుకునేలా మొక్కలను నాటుదాం

-సామాజిక, సాంఘిక బాధ్యతతో మొక్కలను నాటాలి
-రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్





<u>కరీంనగర్ ప్రభాతవార్త:</u>

పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సమతుల్యత కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం కరీంనగర్ గ్రామీణ మండలంలో బొమ్మకల్ శివారులో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ విశిష్టఅతిథిగా పాల్గొని జిల్లా కలెక్టర్, మేయర్, ఐఎంఎ సభ్యులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన తాను, తన చిన్నతనంలో పెద్ద పెద్ద వృక్షాలు, పచ్చని ఆహ్లాదకరమైన మొక్కలతో వాతావరణ సమతౌల్యత ఎర్పడి కాలం వారిగా వాతవరణంలో మార్పులు చోటుచేసుకునేవని, మారుతున్న పరిస్థితుల దృశ్యా మొక్కలను తొలగించడంతో ఎండకాలంలో విపరీతంగా వానలుకురవడం, చలికాలంలో చలి తగ్గిపోవడం వంటి మార్పులు చోటుచేసుకుంటున్నాయన్నారు. వృక్షోరక్షతి రక్షితః అన్న చందంగా మనం మొక్కలు నాటడంతో పాటు సంరక్షిస్తే అవి మనల్ని, మన భవిష్యత్తు తరాలను కాపాడుతాయని అన్నారు. తాను ఎప్పుడు భవిష్యత్తు తరాల అభివృద్ధి కొరకు మాత్రమే ఆలోచిస్తూ పనిచేస్తానని, రాజకీయ అభివృద్ధి కొరకు కాదని, మంచి ఉద్దేశ్యంతో చేపడుతున్న హరితహారం కార్యక్రమానికి మేముసైతం సహకారాన్ని అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

**-మేయర్ వై.సునీల్‌రావు మాట్లాడుతూ..**

మున్సిపాలిటీలలో హరితహారం కార్యక్రమం ద్వారా పచ్చని పర్యావరణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో బాధ్యతను రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చారని, ఆ దిశగా హరితహరంలో ప్రతిసారి మున్సిపల్ నిధులలో 10 శాతం గ్రిన్ బడ్జెట్ కింద మొక్కల కొరకు ఖర్చు చేయాలని చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు.

**-జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ..**

---

డాక్టర్ వృత్తి ఎంతో బాధ్యాతయుతమైందని, రోగి ఆరోగ్య స్థితిని బట్టి త్వరగా వ్యాధిని నయం చేయడంలో డాక్టర్లు ఏవిధంగా కృషి చేస్తారో అదే విధంగా జిల్లా పరిపాలన కూడా ఉంటుందని అన్నారు. జిల్లాలో ఐఎంఏ ఆధ్వర్యంలో చేపడుతున్న హరితహారం కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం తరపున సహకారం అందిస్తామని, జిల్లాను ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చేదిద్దడం ఒక్క ప్రభుత్వ ఆసుపత్రితో సాధ్యపడదని, ఆ దిశగా ప్రైవేటు ఆసుపత్రులు కూడా కృషి చేయాలని, సమిష్టి సహకారంతో జిల్లాలో సంపూర్ణ ఆరోగ్యవంతమైన జిల్లా తీర్చిదిద్దగలమని అన్నారు. జిల్లాలో సిపిఆర్ విధానం గురించి ప్రజలకు అవగాహన కల్పించడంలో రాష్ట్రంలోనే జిల్లా వైద్యులు ముందున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎ స్టేట్ ప్రెసిడెంట్ బి.ఎన్.రావు, బొమ్మకల్ సర్పంచ్ పురమల్ల శ్రీనివాస్, ఎంపీపీ లక్ష్మయ్య, ఎంపీటీసీ లక్ష్మి, జిల్లా ఐఎంఏ ప్రెసిడెంట్ రామ్‌కిరణ్, డాక్టర్ కిషన్, జగన్మోహన్, బంగారు స్వామి, ఇతర డాక్టర్లు పాల్గొన్నారు.

## జగిత్యాలలో ఘనంగా పోచమ్మ బోనాలు

<u>జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :</u>

జగిత్యాల పట్టణంలోని కురుమ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి బోనాలు ఘనంగా నిర్వహించారు. బీరయ్య కళ్యాణ మహోత్సవంలో భాగంగా గురువారం మహిళలు పెద్ద ఎత్తున అందంగా అలంకరించిన బోనాలపై దీపాలు వెలిగించి తలపై ఎత్తుకొని డప్పుచప్పులు, మంగళ వాయిద్యాలు మధ్య ఊరేగింపుగా తరలివెళ్లి పోచమ్మ తల్లికి సమర్పించారు.

## పంచాయితీ కార్యదర్శులకు జువ్వాడి సంఘీభావం

<u>మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :</u>



జూనియర్ పంచాయితీ కార్యదర్శులను, ఔట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పంచాయితీ కార్యదర్శులు నిరవధికంగా సమ్మె గురువారంతో 7వ రోజుకు చేరుకుంది. కాగా గురువారం మెట్‌పల్లిలో జూనియర్ పంచాయితీ కార్యచీదర్శులు, ఔట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జువ్వాడి మాట్లాడుతూ జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమస్యలపై వాళ్ళకి జరిగే అన్యా యాలపై పలు ఆంశాలపై మాటా్లడారు. కోవిడ్ సమయంలో చేసిన సేవలకు జాతీయ అవార్డులు తెచ్చిపెట్టిన కానీ మిమ్మల్ని రాష్ట్ర ప్రభుత్వం ఇలా దిక్కు తోచని పరిస్థితిలోకి తేవడం మన దౌర్భాగ్యం అని సంఘీభావం తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఆధికారంలోకి వచ్చి వెంటనే మీ సేవలను కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కోరుకుంటుందని మీయొక్క సేవలు గ్రామాలభి వృద్ధికి నిదర్శనంగా నిలిచాయని పంచాయితీ కార్యదర్శులకు మద్దతుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు అందె మారుతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఇల్లెందుల రాజు, సీనియర్ నాయకులు డా.బెజ్జారపు శ్రీనివాస్, న్యాయ వాదులు, అబ్దుల్ హఫీజ్, కొమురెడ్డి లింగారెడ్డి, ఇబ్రహీంపట్నం యువజన మండలాధ్యక్షుడు కోటగిరి చైతన్య, చెన్నూరి శివకుమార్, సంగెం సాగర్, తదితరులు పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో...**

జూనియర్ పంచాయితీ కార్య దర్శులను, ఔట్ సోర్సింగ్ పంచా యితీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తున్న మండల కేంద్రంలోని పంచాయితీ కార్యదర్శుల శిబిరాన్ని బిజెపి యువ నాయకుడు పూదరి నిశాంత్ కార్తికేయ గురువారం సందర్శించి సంఘీభావం తెలిపి రూ.5వేలను ఆర్థిక సాయంగా ఆందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, జూనియర్ పంచాయితీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులు మండల సర్పంచ్‌ల ఫోరం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు దాహం తీరుస్తున్న శ్రీ సత్యసాయి సేవ సమితి చలివేంద్రం

<u>జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :</u>



జగిత్యాలలో కొత్త బస్టాండ్ సమీపంలో శ్రీ సత్యసాయి సేవ సమితి వారి ఆధ్వర్యంలో సత్యసాయి సేవా ఆధ్వర్యంలో ప్రయాణికులకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం. నిత్యం వేలాది మంది వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారని వారికి అందుబాటులో వేసవిలో తాగునీరు ఏర్పాటు చేయడం అందులో ఇంకా మినరల్ నీరు అందించడం అభినందనీయమని ప్రయాణికులు భావిస్తున్నారు. ఈ చలివేంద్రంలో ఉచిత మినరల్ వాటర్ పంపిణీ ఈ వేసవి కాలం అంతా అందజేయబడుతుందని సేవా సంఘం సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవ సంస్థల కన్వీనర్ బట్టు రాజేంధర్, చిటుమళ్ల లక్ష్మినారాయణ, అర్వపెల్లి ఆనంద్, కోటగిరి మహేంధర్, నలమాసు రాజశేఖర్, కార్యవర్గ సభ్యులు తెలిపారు.

# ఘనంగా లక్ష మల్లెల పుష్పపూజ

మఠంపల్లి మే 4 ప్రభాతవార్త

మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి తిరుకళ్యాణ మహోత్సవాలలో భాగంగా గురువారం స్వామివారికి లక్ష మల్లెల పు ష్ప పూజ కార్యక్రమాన్ని అర్చకులు కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ బొర్రా వాసుదేవా చార్యులు ఆధ్వర్యంలో ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉదయం ఆలయంలో సుప్రభాతసేవ, ప్రాతఃకాలా ర్చన, ధృవస్వామివారికి పంచామృతాలతో అభిషేకం, ద్రవిడ ప్రబంధన సేవాకాలం, ధృవస్వామికి లక్ష మల్లెల పు ష్పపూజ, సహస్రనామార్చన తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. గురువారం అర్ధరాత్రినుండి స్వామి వారి తిరుకళ్యాణ (తలంబ్రాలు) మహోత్సవం జరగనున్న సందర భంగా తెలుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల ను ండి వేలాదిగా భక్తులు ఆలయానికి చేరుకున్నారు. భక్తులు స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు ఆలయ పాలక వర్గ ంవారు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గురువారం సాయంత్రానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వేలాది గా లక్ష్మీనరసింహస్వామి మాలాధారణ భక్తులు ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# 49 రోజులు అడ్‌దరేట్‌ఆఫ్ 600 కిలోమీటర్లు పూర్తయిన భట్టి పాదయాత్ర

**-రైతుల పట్ల మానవత్వం చూపాలని మార్కెట్ సెక్రెటరీపై సీఎల్పీ నేత భట్టి ఆగ్రహం**

**-ఇందిరమ్మ కాలనీ, బిఎస్ తిమ్మాపురం గ్రామస్తులకు పునరావసం కింద చ్చిన లేఔట్‌ను పరిశీలించిన భట్టి**

భువనగిరి ప్రభాతవార్త:

సీఎల్పీత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 49వ రోజు గురువారం నాటికి 600 కిలోమీటర్లు పూర్తి చేసుకున్నది. భువనగిరి పట్టణ శివారులోని హుస్సేనాబాద్ వద్ద నేషనల్ ఫిషర్స్ మాన్య సెక్రెటరీ బుజ్జి శత్రురావు ఆధ్వర్యంలో హైదరాబాదు నుంచి కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చి భట్టి విక్రమార్కకు భారీ గజమాల వేసి గదను బహుకరించి



ఘనంగా సన్మానం చేశారు. విప్లవాల జిల్లా భువనగిరి జిల్లా, చారిత్రాత్మకమైన భువనగిరి పట్టణం చేరుకునే నాటికి భట్టి విక్రమార్క పాదయాత్ర 600 కిలోమీటర్ల మైలురాయికి పూర్తి చేసుకోవడం విశేషం. ఈ సందర్భంగా భువనగిరిలో అంబేద్కర్ చౌరస్తా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ వద్ద డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి భట్టి విక్రమార్క సమక్షంలో కేక్ కటన చేసి అభినందనలు వ్యక్తం చేశారు. మార్చి 16న ఆదిలాబాద్ జిల్లా, బోథ్ నియోజకవర్గం పిప్పిరి గ్రామం నుంచి మొదలైన పాదయాత్ర ఖానాపూర్ ఆసిఫాబాద్ బెల్లంపల్లి చెన్నూరు, మంచిర్యాల, రామగుండం, ధర్మపురి, పెద్దపల్లి, హుజురాబాద్, హుస్నాబాద్, వర్ధన్నపేట, వరంగల్, వెస్ట్ స్టేషన్‌గన్పూర్, జనగామ, ఆలేరు నియోజకవర్గంలోని వందలాది గ్రామాల్లో పాదయాత్ర పూర్తిచేసుకుని బుధవారం మధ్యాహ్నం భువనగిరి నియోజకవర్గంలోకి భట్టి పాదయాత్ర అడుగు పెట్టింది. బసవపురం డ్యాం పరిశీలన పూర్తిచేసుకుని భువనగిరి చేరుకున్న పాదయాత్రకు 600 కిలోమీటర్లు పూర్తికావడం పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భువనగిరి చెరగని ముద్ర వేసుకున్నది. పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు భువనగిరిలో పీసీసీ జనరల్ సెక్రటరీ పోత్నక్ ప్రమోద్ కుమార్, పీసీసీ సభ్యులు తంగేళపల్లి రవికుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ పోతంశెట్టి వెంకటేశ్వర్ల, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బిస్కుంట సత్యనారాయణ తదితరులు ఇందిరమ్మ కాలనీ వద్ద భట్టి విక్రమార్క పాదయాత్రకు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌కు ముందు పట్టణంలో స్టేడియం నుంచి కిసాన్‌నగర్, టాగూర్‌రోడ్, గంజ్, ఎమ్మార్వో ఆఫీస్, ఆర్‌బినగర్, వీరభద్ర షాపింగ్ కాంప్లెక్స్ మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

-మార్కెట్ కార్యదర్శిపై ఆగ్రహం

బసవపూర్ నుంచి భువనగిరి పట్టణానికి భట్టి విక్రమార్క పాదయాత్ర వస్తుండగా నూతన మార్కెట్ యార్డ్ వద్ద రైతులు ఎదురొచ్చి కల్లాల నుంచి ధాన్యం తీసుకురాగా మార్కెట్‌లోకి రాకుండా అధికారులు గేటు పెట్టి తాళం వేశారని భట్టి విక్రమార్కకు బోరున విలపిస్తూ చెప్పారు. రైతుల కోసం కట్టిన మార్కెట్ యార్డులోకి రైతులను రానివ్వకుండా గేటుకు తాళాలు పెట్టడం ఏంటి అంటూ సెక్రెటరీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తర్వాత రైతులతో మాట్లాడి గిట్టుబాట ధర, తరుగు కొడుతున్న విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి మీ సమస్యలు పరిష్కరిస్తానని అక్కడ ఉన్న రైతులకు భరోసా ఇచ్చారు. ఆలేరు పట్టణంలో ఇటీవల కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో అవకతవకలు జరిగాయని, ఎమ్మెల్యే సునీత ఒత్తిడి మేరకు అధికారులు అర్ధరాత్రి డ్రా తీసి టిఆర్ఎస్ కార్యకర్తలకు ఇచ్చారని సమంత రెడ్డి ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి భట్టి విక్రమార్కకి వినతిపత్రం అందజేశారు. పారదర్శకంగా వ్యవహరించకుండా అవతవకలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకునే విధంగా ఉన్నత అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లాలని కోరారు. రంగారెడ్డి జిల్లాలో కొనసాగే పీపుల్స్ మార్చ్ పాదయాత్ర రూట్ మ్యాప్‌పై సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను భువనగిరి స్టేడియంలో కలిసి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు చర్చింరాడు. ఈనెల 8న సరూర్నగర్ స్టేడియంలో ప్రియాంక గాంధీ బహిరంగా సభ ఉన్న నేపథ్యంలో రూట్ మ్యాప్‌ను అందుకు అనుగుణంగా డిజైన్ చేశారు.



# జర్నలిస్టుల హెల్త్ కార్డులపై కార్పోరేట్ ఆసుపత్రిలో ఉచిత వైద్యం అందించాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

జర్నలిస్టుల హెల్త్ కార్డులపై కార్పొరేట్ ఆసుపత్రిలో ఉచిత వైద్యం అందించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ చానూర్ డిమాండ్ చేశారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన అన్ని కార్పొరేట్ ఆసుపత్రిలో ప్రభుత్వం జారీ చేసిన జర్నలిస్టులకు హెల్త్ కార్డులపై ఉచిత వైద్యం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కొన్ని ఆసుపత్రిలో హెల్త్ కార్డులను పరిగణలోకి తీసుకోవడం లేదని



ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి అన్ని కార్పొరేట్ ఆసుపత్రిలో ఉచిత వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యులు పసుల నరసింహ, తుర్కపల్లి మండల అధ్యక్షుడు షేక్ బురాన్, సభ్యులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలానికి ముందస్తు చర్యలు

నల్లగొండ టౌన్, మే 4 ప్రభాతవార్త



రాబోయే వర్షాకాలానికి ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా ముందస్తు చర్యలను చేపట్టనున్నట్లు మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కెవి రమణాచారి తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఇంజనీరింగ్ శాఖ, వివిధ వార్డు అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రాబోయే వర్షాకాలానికి ముందస్తుగా చేపట్టాల్సిన చర్యలపై పలు సూచనలు చేసింది. అందులో భాగంగా నేడు సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేసినట్లు పేర్కొన్నారు. పట్టణంలో ఉన్న రెండు మీటర్లలోపు , ఆపై ఉన్న కాలువలకు సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే విషయంపై చర్చించారు. అదే విధంగా నీటి కుంటలు, కూలిపోయేందుకు సిద్దంగా ఉన్న నిర్మాణాల తొలగింపు, నిర్మానుష్య ప్రాంతాలు, అభివృద్ధి పనులు జరుగుతున్న ప్రాంతాల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రైవేట్ వ్యక్తులు, మున్సిపల్‌శాఖ ఆధ్వర్యంలో వేసిన బోర్లు ఫెయిల్ అయిన సందర్భంలో వాటిని వెంటనే మూసివేయాలని, కల్వర్టులు ఉన్న ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేయాలని, డిజాస్టర్, ఎమర్జెన్సీ టీమ్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చే వర్షాకాలంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అపార్టుమెంట్లలో ఉండే వారికి కూడా నోటీసులు ఇచ్చి డివాటర్జేషన్ ఏర్పాటు చేసుకునే విధంగడా చర్యలు తీసుకోవాలని, అంతే కాకుండా దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు ప్రజలు పూర్తిగా సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఓపెన్ డ్రైన్‌లో చెత్త వేయరాదని, ఓవర్ హెడ్‌ట్యాంకులు, సెప్టిక్ ట్యాంకులు శుభ్రం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ మసాజ్ హైమద్, డీఈలు, ఈఈలు, వార్డు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రజా సంక్షేమ పథకాలు వివరిస్తూ నిరసన



రాజాపేట ప్రభాతవార్త:

మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద గురువారం నిరసన వ్యక్తం చేశారు. గ్రామాలలో ప్రభుత్వం పథకాలు అమలు చేసిన వివరాలను ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అభివృద్ధి పనులను రంగురంగుల ముగ్గులతో నేలపై వేసి ప్లకార్డులు ధరించి నలబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. న్యాయమైన ఐదు ప్రధాన డిమాండ్ల పరిష్కారం జరిగే వరకు సమ్మెను కొనసాగిస్తామని పంచాయతీ కార్యదర్శులు తెలిపారు. ప్లకార్డులు ధరించి నల్ల బ్యాడ్జీలతో నినాదాలు చేశారు. జేపీఎస్‌లను రెగ్యులర్ చేస్తూ నాలుగు సంవత్సరాల ప్రొబిషనరీ కాలాన్ని కూడా లెక్కింపు చేయానలి, ఓపీఎస్‌లను జేపీఎస్‌లను రెగ్యులర్ చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా పంచాయితీ కార్యదర్శుల క్యాడర్ స్ట్రెంత్‌ను నిర్ధారించి ప్రకటించాలని, విధి నిర్వహణలో మరణించిన పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు ఆర్థిక సాయం చేసి కారుణ్య నియామకాలను వర్తింపజేయాలని, జీవో 317 వల్ల నష్టపోయిన కార్యదర్శులకు న్యాయం చేస్తూ పరస్పర, స్పోజ్ బదిలీలు చేపట్టాలని ప్రధానంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. వీరికి రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ సంఫీుభావం